# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను
http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...
సంప్రదించండి
తెలంగాణ 8099779988
ఆంధ్రప్రదేశ్ 9985337979
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 236 శుక్రవారం 8 మార్చి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## 15 నుంచి తెలంగాణలో
# ఒంటిపూట బడులు

- తెలంగాణ విద్యాశాఖ నిర్ణయం
- ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు పాఠశాలల
- అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్ల ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ

హైదరాబాద్

ఎండ తీవ్రత పెరుగుతున్న క్రమంలో మార్చి15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని తెలంగాణ విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు పాఠశాలల వేళలు నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్ల ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. అయితే పదో తరగతి పరీక్షలు -మిగతా3లో

## కేంద్రం సహకరించకపోతే
# కొట్లాడుతాం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని రేవంత్ విమర్శించారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత ప్రభుత్వం కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రాజెక్టును పక్కనబెట్టిందని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని చెప్పారు. ప్రధాని మోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు.

- ప్రజల కోసమే ఒక మెట్టు దిగా.. రాజకీయాల కోసం కాదు
- అభివృద్ధి కోసం మెట్టు దిగడంలో తప్పు లేదు
- ఎన్నికలప్పుడే రాజకీయాలు. తరువాత అభివృద్ధే మా లక్ష్యం
- గత ప్రభుత్వం కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రాజెక్టును పక్కనబెట్టింది
- మేం అధికారంలోకి రాగానే కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాం
- ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటేడ్ కారిడార్ పూర్తవ్వాలి
- మేము అధికారంలోకి రాగానే ఆ సమస్యను పరిష్కరించాం
- పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలు నష్టపోయారు
- గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకుని రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును పక్కన పెట్టింది
- ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగా...
- ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది



హైదరాబాద్

రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. సికింద్రాబాద్‌లోని అల్వాల్ టిమ్స్ సమీపంలో సీఎం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో గిల్లికజ్జాలు పెట్టుకుని రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్టును పక్కన పెట్టిందని మండిపడ్డారు. గురువారం నాడు సికింద్రాబాద్ అల్వాల్ టిమ్స్ సమీపంలో రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని -మిగతా3లో


# రేవంత్ సర్కార్‌ను కూల్చం.. ఐదేళ్లు ఉండాల్సిందే!



- పార్లమెంట్ జంగ్ సైరన్ మోగబోతోంది
- కేసీఆర్‌కు కరీంనగర్ అంటే సెంటిమెంట్
- నాటి ఉద్యమ కాలాన సింహగర్జన సభకు కరీంనగరే వేదికైంది
- రేవంత్ రెడ్డి అధికారంలో ఉండి ఎందుకు ఫ్రస్టేట్ అవుతున్నారో నాకు తెలీదు
- జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతాననేటోడు మన ముఖ్యమంత్రి

కరీంనగర్

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బయటి నుంచి ఎవరో కూల్చరని.. ప్రభుత్వాన్ని పడగొట్టేవాళ్లు ఆ పార్టీలోనే ఉన్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం కరీంనగర్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డితో పాటు బండి సంజయ్‌పైనా మండిపడ్డారు. కరీంనగర్ నుంచే పార్లమెంట్ జంగ్ సైరన్ మోగబోతోంది. కేసీఆర్‌కు కరీంనగర్ అంటే సెంటిమెంట్. నాటి ఉద్యమ కాలాన సింహగర్జన సభకు కరీంనగరే వేదికైంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనపై కూడా కదనభేరి సభ కరీంనగర్ నుంచే మొదలు కాబోతోంది. ప్రధాని వచ్చి ఏదో హడావిడి చేసే ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డి అధికారంలో ఉండి -మిగతా3లో



## సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే

- భారత్‌కు ఎవరైనా సవాల్ విసిరితే వారు తప్పించుకునే పరిస్థితి లేదు
- రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఢిల్లీలో రక్షణ రంగ సదస్సు
- హాజరైన కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్
- ఎలాంటి సవాల్ కైనా భారత్ సిద్ధంగా ఉందని వెల్లడి
- శాంతి సమయంలోనూ యుద్ధ సన్నద్ధత తమ విధానమని స్పష్టీకరణ

## డిమాండ్‌కు అనుగుణంగా
# విద్యుత్ సరఫరా



- మా డిమాండ్లకు కేంద్రమంత్రులు సానుకూలంగా స్పందించారు
- సింగరేణి సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లామన్న ఉపముఖ్యమంత్రి
- కేసీఆర్, కేటీఆర్‌లు ఇంజనీర్లేమీ కాదని... కానీ వారే ఎక్కువ ఊహించుకుంటున్నారని ఎద్దేవా
- కాళేశ్వరం ప్రాజెక్టును వాళ్లు డిజైన్ చేయడం వల్లే డ్యామేజ్ అయిందని ఆరోపణ

హైదరాబాద్

తెలంగాణ కోసం తాము పెట్టిన పలు డిమాండ్లకు కేంద్రమంత్రులు సానుకూలంగా స్పందించారని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి సమస్యలను తాము కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లామని తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... -మిగతా3లో

# ఒక్క సీటైనా ఇవ్వండి

## ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానం కోసం సీపీఐ లాబీయింగ్



- సిపిఐలో భాగస్వామ్య పక్షంగా వరంగల్ లోకసభ స్థానాన్ని కేటాయించాలని ఖర్గేను కోరిన నేతలు
- భారత్ జోడో యాత్రలో ఉన్న రాహుల్ గాంధీని సంప్రదించి నిర్ణయం తీసుకుంటామన్న ఖర్గే
- ఓటర్లు ఎలా ఆలోచిస్తున్నప్పటికీ, కమ్యూనిస్టు పార్టీల్లో పనిచేస్తోన్నవారు, వారి సానుభూతిపరులు మాత్రం ఎప్పటికైనా ఈ పార్టీలకు అవకాశం వస్తుందనే భావన


ఎరుకల (కుర్రు) సంఘం సభ్యుల తరుపున
మహాశివరాత్రి శుభాకాంక్షలు
అధ్యక్షులు
కుతడి సురేష్
7286059857
ఉపాధ్యక్షులు
కుతడి గంగారాం
7661980397
కోశధికారి
కుతడి నవీన్
9704177931


మహాశివరాత్రి శుభాకాంక్షలు.
శివనామ స్మరణ చేస్తూ,
ఉపవాస, జాగరణ దీక్షలతో
మహాదేవుని
ఆరాధిస్తోన్న భక్తులకు
మహా శివరాత్రి శుభాకాంక్షలు
ఫడ్ జ్ఞానేశ్వర్ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు, బజార్హత్నూర్


మహాశివరాత్రి పర్వదినాన పవిత్ర బ్రహ్మేశ్వరాలయానికి విచ్చేస్తున్న
అశేష భక్తజనానికి స్వాగతం-సుస్వాగతం
మహాశివరాత్రి
శుభాకాంక్షలు
శుభాకాంక్షలతో...
ఆలయ ఉత్సవ కమిటీ- కనకాపూర్, మం॥ లోకేశ్వరం, జి॥ నిర్మల్


మహాశివరాత్రి పర్వదినాన పవిత్ర బ్రహ్మేశ్వరాలయానికి విచ్చేస్తున్న
అశేష భక్తజనానికి స్వాగతం-సుస్వాగతం
మహాశివరాత్రి శుభాకాంక్షలు
సాయి లావణ్య మెడికల్ & జనరల్ స్టోర్
కనకాపూర్, మం॥ లోకేశ్వరం, జి॥ నిర్మల్
బి. రాజు


మహాశివరాత్రి పర్వదినాన పవిత్ర
బ్రహ్మేశ్వరాలయానికి విచ్చేస్తున్న
అశేష భక్తజనానికి
స్వాగతం
సుస్వాగతం
మహాశివరాత్రి శుభాకాంక్షలు
శుభాకాంక్షలతో... గిర్మాయి చిన్నదేవన్న


మహాశివరాత్రి
శుభాకాంక్షలు
వట్టికొండ రామకృష్ణ
రావినూతల గ్రామశాఖ అధ్యక్షులు


మహాశివరాత్రి
శుభాకాంక్షలు
విరపనేని అప్పారావు
బి.జె.పి పార్టీ బోనకల్ మండల అధ్యక్షులు


మహాశివరాత్రి
శుభాకాంక్షలు
ఆళ్ళ మోహన్‌రావు
పెద్దబీరవల్లి గ్రామశాఖ అధ్యక్షులు

# రేవంత్ సర్కార్‌ను కూల్చం.. ఐదేళ్లు ఉండాల్సిందే!

-మొదటి పేజి తరువాయి

ఎందుకు ఫ్రస్టేట్ అవుతున్నారో నాకు తెలీదు. జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతాననేటోడు మన ముఖ్యమంత్రి. ఓ జేబు దొంగలా మాట్లాడుతున్నాడు. అవి సీఎం స్థాయిలో మాట్లాడే మాటలేనా..? "రేవంత్‌రెడ్డి బీపీ పెంచుకోకు. మా వైపు నుంచి నీకు నష్టం లేదు. నీ ప్రభుత్వాన్ని కూల్చం. ఐదేళ్లు నువ్వు అధికారంలో ఉండాలని కోరుకుంటాం. అప్పుడే వెలుగు చీకట్లకు తేడా తెలుస్తుంది. మీ ప్రభుత్వాన్ని కూల్చే ఖమ్మం, నల్లగొండ మానవ బాంబులు మీ పార్టీలోనే ఉన్నాయి. ఇంతకీ అబద్ధపు 420 హామీలు ఎప్పుడు అమలు చేస్తారు?"

.. మానవబాంబులైతామంటున్నాడు రేవంత్. కానీ, ఆయన పక్కనే బాంబులున్నై, అది ఆయన గమనించుకుంటే చాలు. ప్రజలకు కూడా అర్థం కావాలి గాడిదేదో, గుర్రమేదో. చార్సవ్ బీస్ హామీలు అమలు కాకపోతే నిలదీస్తాం. రైతుబంధును రైతుభరోసా అన్నాడు. వచ్చిందా మరి..?. రైతులే ఇప్పుడు రేవంత్ పాలనపై చర్చకు పెడుతున్నారు.. మగాడివైతే రా నువ్వు నిలబడ్డ మల్కాజిగిరికి రా.. నేను వస్తానని సవాల్ విసిరా. కానీ, ఆ ఊసే మాట్లాడుతలేడు. మగాడివైతే ఇచ్చిన హామీలను నెరవేర్చి చూపాలని రేవంత్ కు సవాల్




విసురుతున్నా.. ఆత్మగౌరవం కల్గిన ఏ తెలంగాణా బిడ్డ మాట్లాడని మాటలు మోడీ ఎదుట సాగిలబడి రేవంత్ మాట్లాడుతుండు. రాహుల్ ఏమో గుజరాత్ మాడల్ ను తిడితే.. నువ్వేమో పొగుడ్తావా..?. 90 రోజుల్లోనే ప్రజాభిమానాన్ని కోల్పోయింది రేవంత్ ప్రభుత్వం. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు. పైనున్న ప్రాంతాలకు నీళ్లు తెచ్చే ఒక విజన్ తో కేసీఆర్ అద్భుతమైన కాళేశ్వరం కట్టాడు. రేవంత్, సంజయ్ వంటి పిచ్చోళ్లకు ఇవన్నీ తెల్వవ్. ప్రాజెక్ట్ లో చిన్న సమస్య వేస్తే రిపేర్ చేయకుండా కేసీఆర్ పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. కరువు మీద కేసీఆర్ సంధించిన బ్రహ్మాస్త్రమే కాళేశ్వరం ప్రాజెక్ట్.

మహానుభావులు ఎంపీలుగా గెలిచిన ఈ ప్రాంతం నుంచి బండి అడ్డిమారిగా గెల్చిండు. ఏం మాట్లాడుతాడో ఆయనకే తెల్వదు. దమ్ముంటే బండి సంజయ్ కరీంనగర్ కమాన్ దగ్గరకు రా. మా వినోద్ అన్న ఏం చేసిండో.. నువ్వేం చేసినావో తేల్చుకుందాం. బండి సంజయ్ ఓ సైకో లెక్క తిట్లు తప్ప చేసిందేమీ లేదు. శివలింగం మీద తేలులాగా పైన రాముడు కింద బండి సంజయ్. పొన్నంను మీ అమ్మకే పుట్టినావా అనే చిల్లరగాడు ఎంపీగా అవసరమా అంటూ సంజయ్ పై ఫైర్. బీఆర్ఎస్ బీజేపీ బీ టీమ్ ఐతే కవితపై అసలు కేస్ ఎందుకు అయ్యేది..? కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తూ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటు వేస్తే అది బీజేపీ గెలుపుకు కారణమవుతుందనేది అంతా గమనించాలి. ఎన్నికల తర్వాత రేవంత్ మరొక ఏక్ నాథ్ షిండే, హిమంత బిశ్వాస్ శర్మ కాబోతున్నాడనేది గ్యారంటీ" అని కేటీఆర్ విమర్శలు గుప్పించారు.

# కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతాం

-మొదటి పేజి తరువాయి

చెప్పారు. తాము అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసి ఈ ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు. భూముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణ శాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేసిందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే తక్షణమే తాము అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాజీవ్ రహదారిపై 11 కిలోమీటర్ల పొడవుతో 6 లేన్లతో భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు. రూ. 2,232 కోట్లతో ఈ పనులను చేపట్టనున్నారు. ఈ కారిడార్ పూర్తయితే.. హైదరాబాద్ నుంచి సిద్దిపేట, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ వైపు వెళ్లే వారికి ప్రయాణం సులభం కానుంది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. దీని ద్వారా మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని రేవంత్ విమర్శించారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత ప్రభుత్వం కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రాజెక్టును పక్కనబెట్టిందని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని చెప్పారు. ప్రధాని మోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు.

భైముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణశాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత ప్రభుత్వం జాప్యం చేసిందన్నారు సీఎం రేవంత్. తమ ప్రభుత్వమే అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని తెలిపారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో



కేంద్రం రాష్ట్రానికి సహకరించిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలకు శిక్ష పడిందని దుయ్యబట్టారు. 'ఈ ఎలివేటేడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారం. ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటేడ్ కారిడార్ పూర్తవ్వాలి. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగా.. రాజకీయాల కోసం కాదు. అభివృద్ధి కోసం మెట్టు దిగడంలో తప్పు లేదు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి చేశారా? ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే. కేసీఆర్ హయాంలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం రాలేదు.

అభివృద్ధి కోసం భవిష్యత్తులోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటాం. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతాం. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి మా లక్ష్యం. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. మా పోరాటం ఫలించిందని కేటీఆర్ అంటుండు.. ఏం పోరాటం చేసిండు. ట్విట్టర్‌లో పోస్టులు పెట్టుడా? మేం అనుమతులు తీసుకొస్తే ఆయన పోరాటం అని చెప్పుకుంటుండు. ఈ వేదికగా కేటీఆర్‌కు నేను సూచన చేస్తున్నా. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలి. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేయాలి. ఆయన దీక్షకు దిగితే మా కార్యకకర్తలే ఆయన్ను కంచె వేసి కాపాడుతారు.' అని రేవంత్ పేర్కొన్నారు.

**ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగా...**

ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో కేంద్రం కూడా తమకు సహకరించిందని వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి పనిని చేశారా? అని ప్రశ్నించారు. ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటేడ్ కారిడార్ పూర్తవ్వాలని అన్నారు. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగానని.. రాజకీయాల కోసం కాదని చెప్పారు. ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం౦%) పాలనలోనే అని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం అభివృద్ధి చేశారని నిలదీశారు. ఈ ఎలివేటేడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారంగా నిలుస్తుందని తెలిపారు. అభివృద్ధి కోసం భవిష్యత్‌లోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటామని.. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతామని అన్నారు. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలని.. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. తమ పోరాటం ఫలించిందని మాజీమంత్రి కేటీఆర్ అంటున్నారు... ఆయన ఏం పోరాటం చేశారని ప్రశ్నించారు. ట్విట్టర్‌లో వ్యంగంగా పోస్టులు పెట్టుడు తప్పితే ఆయన చేసిందేమిలేదని ధ్వజమెత్తారు. తాము కేంద్రం నుంచి అనుమతులు తీసుకొస్తే కేటీఆర్ పోరాటం చేశారని చెప్పుకుంటున్నారని విరుచుకుపడ్డారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# ఒక్క సీటైనా ఇవ్వండి

**హైదరాబాద్ :** పార్లమెంటుకు ఎన్నికలు సమీపిస్తుండటంతో జాతీయ స్థాయిలో వరంగల్ లోక్ సభ (ఎస్సీ రిజర్వ్ డ్) స్థానం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) లాబీయింగ్ ప్రారంభించింది. ఈ మేరకు సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కౌన్సిల్ సభ్యుడు రామ కృష్ణ పాండా ఢిల్లీలో ఇటీవల కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. సిపిఐలో భాగస్వామ్య పక్షంగా వరంగల్ లోకసభ స్థానాన్ని కేటాయించాలని నేతలు ఖర్గేను కోరారు. ప్రస్తుతం భారత్ జోడో యాత్రలో ఉన్న రాహుల్ గాంధీని సంప్రదించి నిర్ణయం తీసుకుంటామని ఖర్గే బదులిచ్చారు. వచ్చే ఎన్నికల్లో వరంగల్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసేందుకు సీపీఐ ఆసక్తి చూపుతున్న విషయం తెలిసిందే. తెలంగాణ ఏర్పడ్డ తరువాత సీపీఎం పార్టీ తరపున ఆ పార్టీ ప్రస్తుత కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సుదీర్ఘ పాదయాత్ర చేశారు. తెలంగాణ ఉద్యమంలో సమైక్యవాద పార్టీ ముద్ర నుంచి తప్పించి, మళ్లీ ప్రజా సమస్యలపై సీపీఎం పోరాటం చేసే దిశగా ఈ పాదయాత్ర ఉపయోగపడిందని ఆ పార్టీ చెబుతోంది. కానీ ఎన్నికల రాజకీయాల్లో మాత్రం ఆ ప్రభావం కనిపించలేదు. ఓటర్లు ఎలా ఆలోచిస్తున్నప్పటికీ, కమ్యూనిస్టు పార్టీల్లో పనిచేస్తోన్నవారు, వారి సానుభూతిపరులు మాత్రం ఎప్పటికైనా ఈ పార్టీలకు అవకాశం వస్తుందనే అనుకుంటున్నారు. అయితే పార్టీ సిద్ధాంతాల్లో మార్పు రావాలని కోరుకునే వారు కూడా ఉన్నారు. 80ల నుంచి



మారిన ఆర్థిక పరిస్థితుల్లో కమ్యూనిస్టు పార్టీలు దెబ్బతిన్నప్పటికీ, మళ్లీ ఏదో రోజు పుంజుకుంటాయని హరగోపాల్ అంటున్నారు. "ప్రపంచం అంతా కమ్యూనిస్టులు దెబ్బతిన్నారు. మళ్లీ పుంజుకుంటున్నారు. ఇప్పుడు మళ్లీ మార్పు వస్తోంది. అందుకు నిదర్శనంగా గ్రీస్, బ్రెజిల్ కనిపిస్తున్నాయి. అమెరికాలో సంపద పంచుతాను అన్న శాండర్స్‌కి 6 శాతం ఓట్లు రావడం ఒక పరిణామం" అన్నారు హరగోపాల్. "క్రోనీ క్యాపిటలిజం మీద కష్టజీవులకు ఆగ్రహం వచ్చిన రోజు మేం ఉంటాం. యువత అసంతృప్తితో ఉన్నారు. వారు మావైపు వస్తారు. ప్రజలు వాస్తవాలు తెలుసుకున్నప్పుడు కచ్చితంగా కమ్యూనిస్టు పార్టీ నిలబడుతుంది" అన్నారు ప్రసాద్. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూపోరాటం (భూపోరాటం) కారణంగా ప్రజల్లో మంచి పట్టు ఉండటంతో ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని ఆ పార్టీ ధీమాగా ఉంది. పైగా సిపిఐ, దాని అనుబంధ సంఘాలైన సింగరేణి, ఎల్ ఐసి, బ్యాంకింగ్ మొదలైనవి ఈ ప్రాంతంలో చాలా బలంగా ఉన్నాయి. దాదాపు మూడు దశాబ్దాల అనుభవం ఉన్న సీనియర్ జర్నలిస్ట్ బీఆర్ లెనిన్ (55) అభ్యర్థిత్వాన్ని పార్టీ నాయకత్వం ఖరారు చేసింది. అంతేకాక, లెనిన్ తన తండ్రి బి.ఆర్.భగవాన్ దాస్ వారసత్వాన్ని కలిగి ఉన్నాడు. ఈ ప్రాంతంలో కార్మిక సంఘాల ప్రయోజనాల కోసం పోరాడిన ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకుడు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కలపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, "లెనిన్ కు బిఆర్ఎస్, బిజెపి కంటే అడ్వాంటేజ్ ఉంటుంది, ఎందుకంటే అతని తండ్రి కార్మిక సంఘాలు. ప్రజలలో మంచి గుర్తింపు ఉంది" అని అన్నారు. ముఖ్యంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకుడిగా లెనిన్ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ కు నేతృత్వం వహించిన లెనిన్ తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. కొవిడ్-19 విలయతాండవం చేసినప్పుడు ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందిస్తూ నిరుపేదలకు సేవలందించారు. అయితే ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకొని సీపీఐ ఒక్క సీటును గెలుచుకున్న విషయం తెలిసిందే.

## హైకోర్టు తీర్పును స్వాగతించిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ

**గవర్నర్ కోటా ఎమ్మెల్సీల విషయంలో హైకోర్టు తీర్పుపై బీఆర్ఎస్ నేతల స్పందన**

**రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం తమకు కూడా ఎమ్మెల్సీలుగా అర్హతలు ఉన్నాయని వెల్లడి**

**వెనుకబడిన వర్గాల వారికి చట్టసభలకు అవకాశం అరుదుగా వస్తుందని వ్యాఖ్య**

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల విషయంలో హైకోర్టు తీర్పును బీఆర్ఎస్ స్వాగతించింది. హైకోర్టు తీర్పు అనంతరం బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ... రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం తమకు కూడా ఎమ్మెల్సీలుగా అర్హతలు ఉన్నాయని తెలిపారు. వెనుకబడిన వర్గాల వారికి చట్టసభలకు అవకాశం అరుదుగా వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను హైకోర్టు కొట్టివేసింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తిరస్కరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను నామినేట్ చేశారు. ఈ తీర్మానానికి గవర్నర్ ఆమోదం తెలిపారు. అయితే కేబినెట్‌కు ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసే హక్కు ఉందని... గవర్నర్ తమ విషయంలో పరిధి దాటి వ్యవహరించారని దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలను హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను కొట్టివేసింది.

## రేవంత్.. నీకు చాతనైతే టీడీపీ, కాంగ్రెస్‌ను తిట్టాలి: హరీష్‌రావు

**సంగారెడ్డి:** టీడీపీ అధినేత చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ పార్టీ లోపాలే పాలమూరు పాలిట శాపాలుగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు సీరియస్ కామెంట్స్ చేశారు. పాలమూరు వలసలకు కారణం టీడీపీ, కాంగ్రెస్ పార్టీలే కారణమని ఆరోపించారు. కాగా, హరీష్ రావు తాజాగా



మీడియాతో మాట్లాడుతూ..'సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు వేదికగా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. మహబూబ్‌నగర్ వెనుకబాటుతనానికి కారణం నాటి టీడీపీ, కాంగ్రెస్ పాలనే. ఇప్పుడు రేవంత్ తిట్టాల్సి వస్తే తన గురువు చంద్రబాబును తిట్టాలి. కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను నిందించాలి. చంద్రబాబు పాపాలు, కాంగ్రెస్ పార్టీ లోపాలు, పాలమూరు పాలిట శాపాలుగా మారాయి. పాలమూరు వలసలకు కారణం ఆ రెండు పార్టీలే. గత పార్టీల నాయకులు ప్రాజెక్టుల పేర్లు మార్చారు తప్ప పనులు పూర్తి చేయలేదు. మేము పెండింగ్ ప్రాజెక్టును రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాం. అలాంటి కేసీఆర్‌ను రేవంత్ తిట్టడం అవివేకం. ముఖ్యమంత్రి మాట్లాడే భాషతో, పరుష పదజాలంతో పరిపాలన సాగదు. ప్రతిపక్షంలో ఉన్నట్లు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదు. మంచిపేరు తెచ్చుకోవాలంటే వల్గారిటీ కాదు, చిల్లర మల్లర భాష మాట్లాడి పదవి గౌరవం తగ్గించుకోవద్దు. ఎంత ఎత్తులో ఉన్నామన్నది కాదు, ప్రజలకు ఎంత మంచి చేశామన్నది ముఖ్యం. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం రేవంత్ చేస్తున్నాడు. పదేళ్లు చంద్రబాబు దత్తత తీసుకొని ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. తన తండ్రి చనిపోతే స్నానం చేసేందుకు నీళ్లు లేక నెత్తి మీద నీళ్లు చల్లుకొని వెళ్లినా అని స్వయంగా రేవంత్ రెడ్డి చెప్పారు. ఆ సమయంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాదా?. పాలమూరు కరువుతో రాజకీయాలు చేసింది కాంగ్రెస్, టీడీపీ పార్టీలే. కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను నాడు కాంగ్రెస్ ఎందుకు పూర్తి చేయలేదు. 1984లో కల్వకుర్తికి కొబ్బరికాయ కొట్టి 2014 వరకు 13వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చారు. కానీ, మేము బాగు చేసి నీళ్లు ఇచ్చాము. ఈ నాలుగు ప్రాజెక్టుల కింద ఆరున్నర లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చాం. వలసలు, రైతు ఆత్మహత్యలకు కారణమైంది కాంగ్రెస్ పార్టీనే. వాస్తవాలు కప్పి పెట్టి కేసీఆర్ మీద దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. పాలమూరు ప్రాజెక్టు 80శాతం అయ్యింది. కాల్వలు పూర్తి చేసి నీళ్లు ఇవ్వండి. పార్లమెంట్ ఎన్నికలు ఉన్నాయని ప్రజలను దృష్టి మరల్చే ప్రయత్నం సరికాదు. ఓట్లు, సీట్లే కాదు నిజాయతీగా పని చేయాలి' అని వ్యాఖ్యలు చేశారు.

## డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ సరఫరా

-మొదటి పేజి తరువాయి

కేసీఆర్, కేటీఆర్‌లు ఇంజనీర్లేమీ కాదని... కానీ వారే ఎక్కువ ఊహించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వాళ్లు డిజైన్ చేయడం వల్లే డ్యామేజ్ అయిందని ఆరోపించారు. నిపుణుల కమిటీ నివేదిక వచ్చే వరకు అడ్డగోలుగా మాట్లాడవద్దని సూచించారు. సౌర విద్యుత్ ఉత్పత్తిని గ్రామీణ ప్రాంతంలో కూడా తాము ప్రోత్సహిస్తామన్నారు. ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్‌ను సరఫరా చేస్తామన్నారు. సౌర విద్యుత్‌తో పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలు అధికారంతో పాటు ఆలోచనా జ్ఞానాన్ని కూడా కోల్పోయారని విమర్శించారు. వేసవిలో నీటి ఎద్దడి సమస్య రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. అధికారులను కూడా అప్రమత్తం చేసినట్లు చెప్పారు. తాము సరైన సమయంలో లోక్ సభ అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు.

## 15 నుంచి తెలంగాణలో ఒంటిపూట బడులు



-మొదటి పేజి తరువాయి

జరిగే పాఠశాలలో మాత్రం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లాసులు నిర్వహించాలని ప్రభుత్వం పేర్కొంది. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత మళ్లీ ఉదయం పూటే ఆయా బడులు నడుస్తాయి.

**తెలంగాణలో టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల**

తెలంగాణలో టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల అయ్యింది. ఈనెల 18 నుంచి ఏప్రిల్ 2వరకు పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 నిమిషాల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. అయితే ఈ ఏడాది ఫిజికల్ సైన్స్, బయాలజీ రెండు సబ్జెక్టులకు వేరు వేరుగా పరీక్షలు జరగనున్నాయి. ఈ రెండు సబ్జెక్ట్‌లకు ఉదయం 9.30 నుంచి ఉదయం 11.30 వరకు మాత్రమే పరీక్ష నిర్వహించననున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల 8 వేల 385 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. మొత్తం 2, 676 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇతరత్రా పేపర్లకు అనుమతి నిరాకరించారు. ఇప్పటికే పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లు విడుదల అయ్యాయి. విద్యార్థుల హాల్ టికెట్స్ పాఠశాలలకు చేరుకున్నాయి. %ఎంవ.ంవశ్రీఖఅస్త్రుఖఱ.స్త్రశీజ.ఱఅ% లో కూడా హాల్ టికెట్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

సంపాదకీయం


# నిష్ఫల డబ్ల్యుటిఓ అబుదాబీ చర్చలు !

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ రాజధాని అబుదాబీలో ఫిబ్రవరి 26 నుంచి మార్చి ఒకటవ తేదీ వరకు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) మంత్రుల పదమూడవ సమావేశం (ఎంసి13) జరిగింది. 166 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. చిన్నాచితకా అంశాల మీద కొన్ని ఒప్పందాలు జరిగాయి తప్ప కీలకమైన వ్యవసాయం, మత్స్య సంపద సబ్సిడీలు, తదితర అంశాలపై ఎలాంటి ముందడుగు పడలేదు. ఉమ్మడి ప్రకటన కోసం నాలుగవ రోజు మూడు సార్లు సమావేశం వాయిదా పడింది. కుదరలా. మరో రోజు పొడిగించారు. చివరికి మరిన్ని చర్చలు కొనసాగిద్దాం అనే అంశం మీద తప్ప మరొక ఏకాభిప్రాయం లేదు. పేద వర్ధమాన దేశాలు తమ ప్రయోజనాల కోసం పట్టుబడితే, ధనిక దేశాలూ అంతకంటే గట్టిగా ఉడుం పట్టు పట్టాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ ఒప్పందాలలో సంధికాలం నిబంధన (పీస్ క్లాజ్) ప్రకారం మన వంటి దేశాలు యథాతథ స్థితిని కొనసాగించేందుకు లభించిన ఊరట తప్ప కొత్తగా ఒరిగిందేమీ లేదు.వాణిజ్య వివాదాల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉండే విధంగా సంస్కరించాలన్నది ఒక ప్రతిపాదన. ఇప్పుడున్న వ్యవస్థనే పని చేయనివ్వకుండా 2019 నుంచి అమెరికా, దాని వెనుక ఉన్న ఇతర ధనిక దేశాలు మోకాలడ్డుతుండటంతో ఎలాంటి కార్యకలాపాలు లేవు. ఎలక్ట్రానిక్ (ఇ) కామర్స్‌లో జరిగే లావాదేవీలపై సభ్యదేశాలు కస్టమ్స్ సుంకాలు విధించకూడదన్న నిర్ణయాన్ని 1998 నుంచి ప్రతి సమావేశంలో పొడిగించినట్లుగానే అబుదాబీలో కూడా 2026 వరకు అనుమతించారు. ఇది ఎగుమతుల్లో అగ్రస్థానంలో ఉన్న దేశాలకే లబ్ధి చేకూర్చుతుందని వేరే చెప్పనవసరం లేదు. మన వంటి దేశాలు 'ఎప్పుడైనా వాటి సరసన చేరకపోతామా, మార్కెట్లలో ప్రవేశించకపోతామా, మన కార్పొరేట్లకూ లబ్ధి చేకూర్చలేకపోతామా' అనే ఆశతో ఎదురుచూస్తున్నాయి. ఇదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాలు వర్ధమాన దేశాల సబ్సిడీలకు గండికొట్టేందుకు చూడటంతో పాటు తమ సబ్సిడీలను మరింతగా పెంచుకుంటున్నాయి. వాటిని ప్రతిఘటించే స్థితిలో మిగతా దేశాలు లేవు. అయినా ఎండమావుల వెంట పరుగెత్తినట్లుగా మన వంటి దేశాల పరిస్థితి ఉంది. ఒకవైపు లబ్ధి కోసం రాజీ పడుతున్నాయి, మరోవైపు జనం నుంచి వ్యతిరేకతను చూసి ప్రతిఘటిస్తున్నాయి.  మన రైతాంగానికి రక్షణ కల్పించేందుకు గాను కొన్ని పంటలకు కనీస మద్దతు ధర విధానం, ఆహార భద్రతకు భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) ద్వారా ప్రభుత్వమే ఆహారధాన్యాల సేకరణ విధానాన్ని అమలు జరుపుతున్నాం. ఈ రెండూ కూడా డబ్ల్యుటిఓ నిబంధనలకు విరుద్ధమని వాటిని ఎత్తివేయాలని అమెరికా, ఐరోపా దేశాలు 2013 నుంచి పెద్ద ఎత్తున ఒత్తిడి తెస్తున్నాయి. వాటిని సంతుష్టీకరించేందుకు 2020లో నరేంద్ర మోడీ తెచ్చిన మూడు సాగు చట్టాలు రాజీలో భాగమైతే, రైతుల ప్రతిఘటనతో క్షమాపణలు చెప్పి మరీ తోక ముడవటం రెండోదానికి నిదర్శనం. మొదటిది వాస్తవం, రెండవది వంచన. కనీస మద్దతు ధరలకు చట్టబద్దత కల్పించేందుకు మొరాయించటమే దీనికి నిదర్శనం. అంతిమ ఫలితం ఏమంటే ధనిక దేశాల ఒత్తిడే ఎక్కువగా పని చేస్తున్నది. ముందే చెప్పుకున్నట్లుగా సంధికాలం నిబంధన (పీస్ క్లాజ్) ఇంకా అమల్లో ఉన్నందున ఎఫ్‌సిఐ, ప్రజా పంపిణీ వ్యవస్థలు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రపంచంలో వివిధ దేశాలు రైతాంగానికి ఏటా లక్ష కోట్ల డాలర్ల మేర సబ్సిడీలు ఇస్తున్నాయి. వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశాలు వీటిని ఎత్తివేసి మార్కెట్లో ప్రవేశించే హక్కు తమకు కల్పించాలని పట్టుబడుతున్నాయి. ఇదే సమయంలో నిబంధనలకు వక్రభాష్యాలు చెప్పి పెద్ద ఎత్తున అవి సబ్సిడీలు ఇస్తున్నాయి. ఐరోపా దేశాలు ఇస్తున్న సబ్సిడీలను ఎత్తివేస్తే ప్రపంచంలో వ్యవసాయ ఉత్పత్తుల ధరలు ఎనిమిది శాతం పెరుగుతాయని, అది న్యూజిలాండ్ రైతులకు ఎంతో మేలు చేస్తుందని ఒక సంస్థ చేసిన విశ్లేషణను న్యూజిలాండ్ ప్రతినిధి ఉటంకించారు. ప్రపంచంలో 26 కోట్ల మంది వీటి వేటలో ఉపాధి పొందుతున్నారు. చిన్న స్థాయిలో చేపలను పట్టే దేశాల వారు సబ్సిడీల వలన నష్టపోతున్నారు. ఆయా దేశాల సముద్ర తీరానికి రెండు వందల నాటికల్ మైళ్ల అవతల ఎవరైనా చేపలు పట్టవచ్చు. చైనా, ఐరోపా లోని ధనిక దేశాల దగ్గర భారీ నౌకల ద్వారా చేపలను పట్టే సంస్థలు ఉన్నాయి. వాటితో చిన్నవారు పోటీ పడలేరు. భారీ నౌకలకు వ్యతిరేకంగా వర్ధమాన, పేద దేశాలు తెస్తున్న ఒత్తిడికి ఎలాంటి ఫలితమూ కనిపించటం లేదు. రెండవది సముద్ర ఉత్పత్తుల నిర్వచనాల్లో ఉన్న లొసుగులను ఆధారం చేసుకొని ధనిక దేశాలు వ్యవసాయానికి ఇస్తున్నట్లుగానే వీటికి భారీ సబ్సిడీలు ఇస్తున్నాయి.రెండు సంవత్సరాల క్రితం కుదిరిన ఒప్పందం ధనిక దేశాల సంస్థలకు మేలు చేకూర్చేదిగా ఉంది. చట్టవిరుద్ధంగా, వివరాలు వెల్లడించని, నియంత్రణ విధానం లేకుండా పట్టినవాటికి, పరిమితికి మించి నిల్వలు ఉన్న చేపలకు సబ్సిడీ ఇవ్వకూడదన్న నిబంధనను 2022లో ఆమోదించారు. ఈ ఒప్పందాన్ని నూట పది దేశాలు ఆమోదిస్తేనే అమల్లోకి వస్తుంది, మరొక 39 దేశాలు సంతకాలు చేయాల్సి ఉంది. దీని నిబంధనల్లో ఉన్న లోపాల కారణంగా ఏకీభావం కుదరలేదు.  ఈ ఒప్పందం మీద జరిగిన ప్రజా విచారణలో పాల్గొన్న వారు ఇప్పటి వరకు కార్పొరేట్లు భూములను కొల్లగొట్టారని, ఇది అమల్లోకి వస్తే సముద్రాలను ఆక్రమిస్తారని, నియంత్రణలు లేకపోతే దోపిడీకి హద్దే ఉండదని హెచ్చరించారు. పేద దేశాలు ప్రపంచ వాణిజ్య సంస్థ నుంచి వెలుపలికి వచ్చి ప్రత్యామ్నాయం గురించి ఆలోచించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో పెట్రోలియం ఉత్పత్తుల మీద ఇస్తున్న సబ్సిడీని ఎత్తివేయాలన్న ధనిక దేశాల డిమాండ్‌కు అబుదాబీలో మరో అడుగు ముందుకు పడింది. మన దేశంలో నరేంద్ర మోడీ సర్కార్ సబ్సిడీలను ఎత్తివేయటమేగాక, సెస్సుల రూపంలో జనం జేబులను కొల్లగొడుతున్న సంగతి తెలిసిందే. ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడటం కంటే తక్షణమే ప్రత్యామ్నాయంగా పేద దేశాలకు ఆహార సర్వసత్తాక హక్కు, సామాజిక న్యాయం, అంతర్జాతీయ సౌహార్ద్రతల ప్రాతిపదికన సంస్కరణలు జరగాలని అబుదాబీ సమావేశాలను ఉద్దేశించి అనేక రైతు, వ్యవసాయ కార్మిక, ఇతర వ్యవసాయ సంబంధ సంస్థలు కోరాయి. బహుముఖ సంక్షోభాలు తలెత్తిన వర్తమానంలో వాటిని పరిష్కరించేందుకు డబ్ల్యుటిఓ పనికిరాదని, ప్రత్యామ్నాయం గురించి ఆలోచించాలని కోరాయి. ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలోని 65 దేశాల్లో 2023లో రైతులు పోరుబాట పట్టారని వారిలో ఉన్న అశాంతికి ఇది నిదర్శనమని పేర్కొన్నాయి. ధనిక దేశాల నుంచి చౌకగా వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులతో అనేక దేశాల్లో రైతులు నష్టపోతున్నారు. కొన్ని చోట్ల పర్యావరణ రక్షణ పేరుతో వ్యవసాయం మీద ఆంక్షలు విధిస్తున్నారు.  పంజాబ్, హర్యానాల్లో వరుసగా వరి వేయకుండా పంటల మార్పిడి పద్ధతిని అనుసరిస్తే మూడు పప్పుధాన్యాలు, పత్తి, మొక్కజొన్నలను కనీస మద్దతు ధరలకు ఐదు సంవత్సరాల పాటు కొనుగోలు చేస్తామని తాజాగా కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను రైతులు తిరస్కరించిన సంగతి తెలిసిందే. అబుదాబీలో మన దేశం వ్యవహరించిన తీరుతెన్నులను చూద్దాం. ఆహార ధాన్యాల సేకరణ, నిల్వలు, కనీస మద్దతు ధరల విధానాన్ని కొనసాగించాలని కోరటం తప్ప వాటిని వ్యతిరేకిస్తున్న అమెరికా, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి దేశాల మీద గట్టిగా ఒక్క మాట కూడా మాట్లాడలేదంటే అతిశయోక్తి కాదు. వ్యాపారేతర అంశాలను ఎజెండాలో చేర్చకుండా చూడటంలో, దేశ ప్రయోజనాలను కాపాడటంలో విజయవంతం అయినట్లు మన దేశ అధికారులు వర్ణించినట్లు వార్తా సంస్థలు తెలిపాయి. చైనాతో 120 దేశాలు ముందుకు తెచ్చిన "అభివృద్ధి కోసం పెట్టుబడుల ఒప్పంద" ప్రతిపాదనను మన దేశంతో పాటు దక్షిణాఫ్రికా అడ్డుకున్నాయి. ఈ పెట్టుబడులు డబ్ల్యుటిఓ ద్వారా వస్తే అభ్యంతరం లేదని, వేరే మార్గంలో ప్రతిపాదించినందున వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నాయి. అదే విధంగా ఎగుమతులకు లింగవివక్షను ముడి పెట్టటాన్ని కూడా అడ్డుకున్న వాటిలో మనదేశం ఒకటి. ఆహార సబ్సిడీకి 1986-88 సంవత్సరాల ధరలను ప్రాతిపదికగా తీసుకుంటున్నారని, దీన్ని తాజా ధరలతో నవీకరించాలని మన దేశం కోరింది. విదేశాల్లో ఉన్న వలస కార్మికులు (వీరికి అతిథి కార్మికులని ముద్దుపేరు) తమ దేశాలకు పంపే పొదుపు మొత్తాల ఖర్చు ఆరు శాతానికి మించి ఉంటోంది. దీన్ని తగ్గించాలని ఆ యా దేశాలు కోరుతుండగా వీల్లేదని ధనిక దేశాలు పట్టుబడుతున్నాయి.

# మధుర గాయకుడు ఎంఎస్ రామారావు

"శ్రీ హనుమాన్ గురుదేవులు నా యెద పలికిన సీతా రామ కథ....నే పలికెద సీతా రామ కథ"... ఎమ్మెస్ రామారావు సుమధుర కంఠం నుండి జాలువారిన సుందరాకాండ వినని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హనుమాన్ జయంతి, శ్రీ రామ నవమి నేపథ్యం లో, హనుమాన్ మండల దీక్షలు, రామ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ విన్నా సుందరాకాండ విని పించడం సర్వ సాధారణమే. అంతే కాక, ఆంజనేయ, రామాలయాలలో నిరంతరం మైకుల ద్వారా రామా రావు గానం చేసిన సుందరాకాండ ప్రతిధ్వనించడం కద్దు.  మోపర్తి సీతారామారావు అంటే ఎవరో చాలామందికి వెంటనే స్ఫురించక పోవచ్చును. కాని ఎం.ఎస్.రామారావు అనగానే తెలుగు సినిమాల తొలి నేపథ్య గాయకునిగా సంగీతాభిమానులకు,  పాత తరం సినీ ప్రేక్షకులకూ ఆయన గుర్తుంటారు. సుందరదాసు' అన గానే ఆయన యావత్ తెలుగు ప్రజ లందరికీ సుపరిచితులు, సుప్రసి ద్ధులు. ఆయన రచించి, సంగీతం సమకూర్చి గానం చేసిన 'సుందర కాండ' గీతాలు యావదాంధ్ర దేశంలోనూ మారు మ్రోగాయి. మారు మ్రోగుతున్నాయి. ఇంకా మారు మ్రోగుతూనే ఉంటాయి.

రామాయణంలోని మధురమైన 'సుందరకాండ' కథను, తేట తెలుగులో, మృదు మధురమైన శైలిలో ఆయన పాడిన తీరు అసమానం, అపూర్వం, అద్వితీ యం. ఇలా మూడు విధాలుగా స్వీయ రచన గావించి, సంగీతం సమకూర్చి, స్వయంగా గానం చేసిన అసమాన ప్రతిభాశాలి ఎమ్మెస్ రామారావుకు ముందు మరొక లేరనడం అతిశయోక్తి కాదు. ఆయనకు "సుందర దాసు" అనే బిరుదు ఉంది. గేయ రూపంలో రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము "ఎమ్మెస్ రామారావు సుందరకాండ" గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడా రు. ఆ రెండూ ఆయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చి పెట్టాయి. ఎమ్మెస్ రామారావు (మోపర్తి సీతారామారావు) 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన



మోపర్రు గ్రామలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు మోపర్తి రంగయ్య, మంగమ్మ గార్లు సీతారామ భక్తులు. చిన్నతనం నుండే రామారావు గారు పాటలు పాడుతుండేవారు.  ఈయ న విద్యాభ్యాసము నిడుబ్రోలు ఉన్నత పాఠశాలలో, గుంటూరు హిందూ కళాశాలలో జరిగింది. ఇంటర్మీడియేట్ రెండవ సంవత్సరం చదువుతున్న రోజుల్లో (1941 లో) అంతర్ కళాశాలల లలిత సంగీత పోటీలో మొదటి బహుమతి గెలుచు కున్నారు. న్యాయనిర్ణేతల్లో ఒకరైన అడవి బాపిరాజు చలన చిత్ర రంగంలో ప్రవేశించమని ఆయనను చాలా ప్రోత్సహించారు. 1944 లో ప్రఖ్యాత సినీ దర్శక నిర్మాత వై.వి.రావు తన తహసీల్దార్ చిత్రంలో ఎమ్మెస్ చేత మొదటి సారిగా "ఈ రేయి నన్నొల్ల నేరవా రాజా" అనే ఎంకి పాట పాడించా రు. ఆ చిత్రంలో కథా నాయకుని పాత్ర పోషించిన  సి.హెచ్. నారాయణ రావుకు పాడారు. తెలుగు చలన చిత్ర చరిత్రలో ఇది మొట్ట మొదటి నేపథ్య గానం. అలా తెలుగు చలనచిత్ర చరిత్రలో మొట్ట మొదటి నేపథ్య గాయకులుగా గుర్తింపు పొందారు. తరువాత ఎమ్మెస్ దీక్ష, ద్రోహి, మొదటి రాత్రి, పాండురంగ మహత్యం, నా యిల్లు, సీతారామ కల్యాణము, శ్రీరామాంజనేయ యుద్ధము మొదలైన సినిమాలలో పాడారు. 1944 నుంచి 64 వరకు తెలుగు చలన చిత్రాలలో నేపథ్య గాయకునిగా మద్రాసులో నివసిం చిన ఆయన 5 సంవత్సరాల పాటు కర్ణాటక శాస్త్రీయ సంగీతం నేర్చుకు న్నారు. కొన్ని పాటలు రాసి నల్ల పిల్ల, తాజ్ మహల్, హంపి, కనీసం, హిమాలయాలకు రాలేనయ్యా, మొదలైన గ్రామఫోన్ రికార్డులు ఇచ్చారు. నీరాజనం చిత్రంలో "ఈ విశాల ప్రశాంత ఏకాంత సౌధములో నిదురించు జహాపనా" పాటలో ఎమ్మెస్ గొంతు వినిపించింది. 1963 సంవత్సరాంతంలో  మద్రాసు వదిలి వెళ్లి, రాజమండ్రి చేరుకుని 1974వరకు అక్కడే నివసించారు. అక్కడ నవభారతి గురుకులంలో పది సంవత్సరాలు ఉద్యోగం చేసా రు. 1970 లో పెద్ద కుమారుడు బాబూరావు భారతీయ వాయుసేన ఇండియన్ ఏర్ ఫోర్స్ లో పైలట్ ఆఫీసరుగా నియమితుడైనారు. 1971లో పాకిస్థానుతో జరిగిన యుద్ధ కాలంలో అతని ఆచూకీ తెలియ లేదు. తల్లి తండ్రులిద్దరూ భయం చెంది కుమారుని క్షేమం కోసం వాయు కుమారుడైన హనుమంతుని ఆరాధించడం మొదలు పెట్టారు. తర్వాత కొంత కాలానికి అబ్బాయి క్షేమంగా ఇల్లు చేరడంతో శ్రీ హనుమానుడే వారి ఇష్ట దైవమైనాడు. ఆయన హను మాన్ చాలీసా, సుందరకాండ వ్రాయడానికి అదే ప్రేరణ. 1972 నుండి 74 వరకు తులసీదాసు హనుమాన్ చాలీసాను హిందీ నుంచి తెలుగులోనికి అనువదిం చారు, తన పేరుతో అవినాభావ సంబంధమేర్పడ్డ సుందరకాండ గేయ రచన చేశాడు. 1975 నుంచి హైదరాబాదులోని చిక్కడపల్లిలో నివసించారు. రామారావుకు 1977 సంవత్సరంలో సుందరదాసు అనే బిరుదాన్ని ఇచ్చారు. ఈయన ఏప్రిల్ 20, 1992న హైదరాబాదులో తుది శ్వాస విడిచారు.

# అజ్ఞానం వున్న చోటే దేవుడున్నాడు?

దేవుడున్నాడని నమ్మే భక్తులతో పాటు మనం కూడా వున్నాడనే నమ్ముదాం. ఎందుకంటే ప్రపంచంలో చీకటి వుంది. అజ్ఞానం వుంది. లేవని అనలేం కదా? అలాగే దేవుడు కూడా వున్నాడు. అజ్ఞానం వున్న చోట దేవుడుంటాడు. జ్ఞానం వెలుగులు ప్రసరించిన చోట మాయమైపోతాడు. ఇందులో మరో మాటకు తావు లేదు. ఊరికే దైవభక్తుల విశ్వాసాలతో గొడవ ఎందుకూ? దేవుడున్నాడు. అజ్ఞానం కూడా వుంది. ఆ రెండూ ఒకటే కాబట్టి అజ్ఞానం దేవుడున్నాడు! దైవభావనలో అజ్ఞానం వుంది!! యదార్థాన్ని ఒప్పుకోని వారితో మనకు పేచీ లేదు. ఈ రకంగా కూడా ఒకసారి ఆలోచించి చూడమని చెపుతున్నాం అంతే!! పాలల్లో నెయ్యి కనబడదు. ఈ విశ్వంలో దేవుడు కనబడడు. పాలల్లో నెయ్యి కనబడనంత మాత్రాన నెయ్యి లేనట్టు కాదు గదా? అని ఆస్థికులు వితండవాదం చేస్తుంటారు. వాళ్ళు ఆలోచించాల్సిందేమంటే పాలల్లో నెయ్యి తియ్యడానికి ఒక పద్ధతి వుంది. ఆ పద్ధతి ప్రకారం ఎవరు చూసినా, ఎప్పుడు చేసినా, ఎక్కడ చేసినా పాల నుండి నెయ్యి తియ్యొచ్చు. అలాగే విశ్వంలోని దేవుణ్ణి వెలికి తీయడానికి శతాబ్దాలుగా యోగులు, భక్తులు ప్రయత్నిస్తున్నారు. అయినా బయట పడడం లేదు. అన్ని మతాల భక్తులూ ప్రయత్నిస్తూనే వున్నారు. ఎవరేం చేసినా అంతా వృథా! ఏ దేవుడూ ఎక్కడా, ఎప్పుడూ ఎవరికీ కనబడలేదు. సింబాలిక్‌గా వ్యాఖ్యానాలు చేయడం సులభమేమో గాని, నిజంగా వెతికి చూపడం సాధ్యం కాలేదు. ఇక ముందు కూడా కాదు. లేనిది చూపడం, శూన్యాన్ని ప్రదర్శించడం ఎవరివల్లా కాదు. అలా చూపిస్తామన్న వాళ్ళు మోసగాళ్ళవుతారు. అలాంటి వారికి చట్టప్రకారం శిక్షలు వేయాలే గాని, స్వేచ్ఛగా సభ్య సమాజంలో తిరగనీయరాదు. మెదళ్ళు లేని జనం అలాంటి వారి పాదాల మీద పడి దొర్లుతూ వుంటే, బుద్ధిలేని ప్రభుత్వాలు వారికి వసతులు కల్పిస్తున్నాయి. చూసి ఆనందిస్తున్నాయి!! సూర్యుడి కిరణాలు చర్మానికి స్పర్శ ద్వారా తెలుస్తున్నాయి. సూర్యుడు వున్నాడు అని అనడానికి ఆధారముంది. మరి దేవుడనే వాడు వుంటే అతడి కిరణాలేవీ? అతడి దయకు, చల్లని చూపుకి ఆధారాలేవీ? ఆస్థికులు మేజిక్కులు రాసుకొని తృప్తి పడుతుంటారు. జనమంతా ఆ మేజిక్కులకు గిమిక్కులకు పరవశించిపోవాలని ఆశిస్తుంటారు. దేవుడుంటే హత్యలు, అత్యాచారాలు ఎందుకు జరుగుతున్నాయి? నేరాలని ఆపలేని దేవుడు నీ కష్టాలను తీరుస్తాడని ఎలా నమ్ముతున్నావ్? దేవుడుంటే తప్పు చేసిన వారికి ఎందుకు చంపడం లేదు? రాక్షసులు తప్పు చేస్తే దేవుడు వారిని శిక్షించాడని, శపించాడని, చంపాడని రకరకాలుగా కట్టు కథలు రాసుకుని శతాబ్దాలుగా ప్రచారం చేస్తున్నారు కదా? మరి ఇప్పుడు సమాజంలో కొందరు తప్పులు చేస్తున్నారు. నేరాలకు, ఘోరాలకు పాల్పడుతున్నారు 'సంభవామి యుగే యుగే' అని చెప్పుకొన్న ఆ దేవుడు ఎందుకు రావడం లేదు? తన విధ్యుక్త ధర్మాన్ని మరిచిన వాడు దేవుడెలా అవుతాడు? ఏ పనీ చేతకానప్పుడు వున్నా, లేకున్నా ఒకటే కదా? అంటే అంతా అబద్ధమేనన్న మాట! కల్పించుకొన్న కట్టు కథలతో ఎంత కాలమని స్వాంతన పొందుతారు? వాస్తవాల నుండి ఎంత కాలమని పారిపోతారు? దేవుడు వున్నాడని ఘంటాపథంగా ప్రచారం చేసే పురాణాల విషయానికొద్దాం! 'రామాయణ, మహాభారత, భాగవత గ్రంథాలన్నీ పుక్కిటి పురాణాలు కావు, ఇతిహాసాలు!' అని గొప్పగా చెప్పుకొనేవారు ఒక ప్రశ్నకు సమాధానమివ్వాలి. ఇతిహాసం అంటే చరిత్ర! మరి ఈ పురాణ గ్రంథాలలో చారిత్రక అంశాలేవీ? బుద్ధుడి గురించి గాని, మౌర్య వంశం గురించి గాని, గుప్తరాజుల గురించి గాని హర్షుడి గురించి గాని ఎక్కడా ఏవీ లేవెందుకు? ఏడు వందల యాభై యేళ్ళ క్రితం బౌద్ధ విశ్వవిద్యాలయాలు తగులబెట్టి నాశనం చేసిన సంఘటనలు ఈ ఇతిహాసాల్లో లేవెందుకు? ఈ వివరాలన్నీ ఆనాటి చీనీ యాత్రికుల నోట్స్ నుండి సంగ్రహించుకోవాల్సి వచ్చింది కదా? చివరకు సింధూ నాగరికత గురించి ఈ ఇతిహాసాల్లో ఏమైనా వుందా? ఏదీ లేదే? మరి వీటిని 'ఇతిహాసాలని' ఎలా అంటారు? పుక్కిటి పురాణాలనే అనాలి? పైగా బుద్ధుడి కాలంలో ఏ సంస్కృతి వుంది? బుద్ధుడి తండ్రి ఏ ధర్మం పాటించేవాడు? అని ప్రశ్నిస్తూ అతి తెలివి ప్రదర్శిస్తారు. ముందు విశ్వాసాల్ని, కట్టు కథల్ని, మహిమల్ని పక్కన పెట్టి యదార్థాన్ని అర్థం చేసుకోగలిగితే, అన్ని అర్థమవుతాయి. బుద్ధుడి కాలంలో విలసిల్లింది శ్రమన సంస్కృతి. అశోకుడి స్తంభాల గురించి ఈ బ్రాహ్మణవాదులకు తెలియదు. తెలుసుకోరు. పైగా అశోక స్తంభాన్ని 'భీముడి గధ' అని ప్రచారం చేస్తారు. ఆ స్తంభాల మీద చెక్కి వున్న శాసనాలు కూడా అర్థం చేసుకోరు. రామాయణ, మహాభారతంలోని అంశాలు అందులో చెక్కి వున్నాయని భ్రమపడతారు. జనానికి కూడా అదే భ్రమ కల్పిస్తారు. ముందు కాస్త చరిత్ర, భూగోళం, సైన్స్ చదువుకోండిరా బాబూ! రామాయణ, భారతాల్ని కావ్యాలనండి. సృజనాత్మక రచనలనండి. అందరూ ఒప్పుకుంటారు. ఇతిహాసాలంటారా? మీరు తప్పులో కాలేసినట్టే. చరిత్రకు ఆధారాలుంటాయి. కట్టు కథలకు ఆధారాలుండవు. గత ఏడు, ఎనిమిది వందల ఏళ్ళ క్రితం తీరిగ్గా కూచుని రాసుకున్న ఈ కల్పిత గాథల్ని ఆ దేవదేవుడే దిగి వచ్చి మానవుడికి అందించిపోయాడని మరో కట్టుకథ అల్లి చెప్పుకోండి సాధారణ శకానికి ముందు (అంటే క్రీ.పూ.) నాలుగైదు వేల యేళ్ళ క్రితం నాటి చరిత్ర అంతా పరిశోధకులు వెలికి తీశారు కదా? మీ దేవదేవుడు ఎక్కడా కానరాలేదు. ఆయన వేదాలు, పురాణాలు ఎక్కడ, ఎప్పుడు ఇచ్చాడో తేదీ, సమయం గట్రా ఆధారాలు తీసి చూపండి. ఉట్టి విశ్వాసాలు ఇప్పుడు నడవ్వు. విశ్వాసాల యుగం అంతమైపోయింది. ఇది ప్రతిదీ క్షుణ్ణంగా అధ్యయనం చేసి తెలుసుకొనే యుగం ప్రారంభమైంది. ఇంకా చచ్చు పుచ్చు కథలు చెపుతామంటే జనం నమ్మరు. కాలం మారింది. తరం మారింది. వైజ్ఞానిక అవగాహన పెరిగింది. "విజ్ఞానం ద్వారా బలమైన తాత్వికత, నిజాయితీ, బుద్ధి కుశలత లభిస్తాయి. శ్రమ పట్ల గౌరవం ఏర్పడుతుంది. పెరుగుతుంది" అని అన్నారు ప్రసిద్ధ రష్యన్ రచయిత మాక్జిమ్ గోర్కీ. అన్నం ఉడికిందా లేదా తెలుసుకోవడానికి ఒకటి రెండు మెతుకులు చూస్తే చాలునన్నట్లు పురాణాల్ని అసంబద్ధమైన, తలాతోకా లేని కట్టుకథలని తేల్చడానికి ఒకటి రెండు విషయాలు విశ్లేషించుకుంటే చాలు! రాముడు హనుమంతుడి ఆరాధ్య దైవం. అలాంటి దేవుడి గుప్తాంగాల వివరాలు భక్తుడికి ఎలా తెలుస్తాయి? వాల్మీకి రామాయణం, సుందరకాండ, 35వ, 17వ శ్లోకం చదివిన వారికి కరెంటు షాక్ తప్పదు. 1927 నాటి ప్రతి నుండి, ఇటీవలి ముద్రణ వరకు (గీతా ప్రెస్ గోరక్‌పూర్) విషయం అంతా ఒకటే. మార్పు లేదు. రాముడి గుప్తాంగాల వర్ణన హనుమంతుడు చేయడం అదీ సీతకు వినిపించడం ఏమిటో మనబోటి వారికి అర్థమే కాదు. "పురాణాల్లో బూతు పురాణాలు వేరయా అని కాదు, పురాణాలంటే బూతు పురాణా లేనయా' అని అనుకోవాల్సి వస్తోంది. విజ్ఞులు ఆలోచించాలి. ఎవరి దగ్గరైనా గీతా ప్రెస్ వారు ముద్రించిన మహాభారతం వుంటే, అందులో అనుశాసన పర్వం తిరగేయండి.

# నరకాన్ని దూరం ముక్తీశ్వరులు

అవిభక్త కరీంనగర్, నేటి జయ శంకర్ భూపాల్ పల్లి జిల్లాలోని మారుమూల ఆటవీ ప్రాంతమయమైన మహదేవ్ పూర్ మండలం పరిధిలోని గోదావరీ తీరస్థ అత్యంత ప్రాచీన కాశేశ్వర దేవస్థానం బహువిధ ప్రత్యేకతలకు నిలయంగా ఉంది. తెలుగు నేలపై ప్రముఖ త్రిలింగమనే పదం నుండి "తెలుగు" పదం రూపు దిద్దుకున్నదని చారిత్రక పరిశోధకుల భావన. గోదావరి తీరాన ఒకవైపు కాళేశ్వరం, మరోవైపు మహారాష్ట్ర ఉండగా, మహారాష్ట్ర సరి హద్దున సిరోంచ తాలూకాకు 4కిలోమీటర్ల దూరానే కాళేశ్వరం ఉంది. అవిభక్త ఆంధ్రప్రదేశ్  లోని శైవ క్షేత్రాలైన శ్రీశైలం మల్లికార్జునుడు, ద్రాక్షారామం లోని భీమేశ్వరుడు, కాళేశ్వరం లోని లోని కాళేశ్వర, ముక్తీశ్వరులు మహిమాన్వితులు. దేశంలో సరస్వతీ ఆలయాలు మూడు మాత్రమే ఉండగా, ఆదిలాబాద్ జిల్లాలోని 'బాసరలో జ్ఞాన సరస్వతి, 'కాశ్మీర్'లో బాలస రస్వతితో పాటు 'కాళేశ్వరం'లో మహా సరస్వతి ఉన్నాయి. అలాగే సూర్య దేవాలయాలు మూడే ఉంటే వాటిల్లో ఒరిస్సాలోని 'కోణార్క్', శ్రీకాకుళం లోని 'అరిసెవెల్లి'తో కూడి 'కాళేశ్వరం' ఒకటిగా ఉంది. కాళేశ్వరం బ్రహ్మతీర్థం, నర సింహ తీర్థం, హనుమత్ తీర్థం, జ్ఞాన తీర్థం, వాయు తీర్థం, సంగమ తీర్థాదులకు నెలవై ఉంది.  కాళేశ్వర దేవాలయంలో దేశంలో మరె చ్చటనూ కానరాని విధంగా "ఒకే పానవట్టంపై శివుడు, యముడు" వెలసి ఉన్నారు. ఇక్కడ గోదావరి, ప్రాణహిత" నదులతో పాటుగా అంతర్వాహినిగా సరస్వతీ నది" ప్రవహించడం మూలాన "త్రివేణీ సంగమ తీరం"గా దక్షిణ కాశీగా ప్రసిద్ధి నొందుతున్నది. ఈ క్షేత్రంలో శుభానంద దేవి, శ్రీ సరస్వతి - శ్రీరామ, శ్రీ ఆదిముక్తీశ్వర, శ్రీసంఘమేశ్వర, దత్తాత్రేయ, ఆంజనేయ, సూర్య దేవాలయాలు ఉన్నాయి. ప్రధానాలయం లో ఒకే పానవట్టం  పైన కాళేశ్వర, ముక్తీశ్వరులు వెలసి ఉండగా, ముక్తీశ్వరునికి రెండు నాసికా రంధ్రాలున్నాయి.  ఈ రంధ్రాలలో ఎంత నీరు పోసినా, పైకి రాదు త్రివేణీ సంగమంలో అట్టి నీరు కలుస్తుందని చారిత్రక ఆధారాలు స్పష్టపరుస్తున్నాయి. కాళేశ్వరుని ముందు పూజించి, తర్వాత ముక్తీశ్వరుని పూజిస్తే, స్వర్గప్రాప్తి తప్పక కలగగలదని భక్తుల విశ్వాసం. కాళేశ్వర ప్రధానాలయానికి పశ్చిమ దిశన యమగుండం మీద సుమారు ఒక కిలోమీటరు దూరాన ఆది ముక్తీశ్వరాలయం ఉంది. దానికి చుట్టూరా ప్రకృతి సిద్ధంగా విభూతిరాళ్ళు లభించడం విశేషం. కాళేశ్వర తీర్థ, క్షేత్రం శిల్ప కళా నిలయం. బయట పడిన అనేక శిల్పాలు గత వైభవ చిహ్నాలుగా నిలిచాయి. పురావస్తు శాఖ తవ్వకాలలో బౌద్ధ విహారాల పునాదులు, గోడలు, మహా  స్థూపాలు, కంచు సంబంధిత బుద్ధ భగవానుని విగ్రహాలు లభించాయి.  ఆలయ ప్రవేశ ప్రదేశంలో ఉన్న యమకోణం నుండి బయటకు వెళితే యమదోషం పోగలదని భక్తుల నమ్మకం. ఇక్కడ హిందూ ముస్లింలు సోదర భావంతో సహజీవనం చేసినట్లు కాకతీయుల శిలా ఫలకాలు తెలుపు తున్నాయి. కలియుగ ప్రారంభం నుండీ ప్రసిద్ధ శైవ క్షేత్రమని కాళేశ్వర ఖండంలో పేర్కొబడింది. క్రీ.శ.1140లో చాళక్య జగదేక మల్లుని అధికార సుస్థిర ప్రయత్నంలో మంథెనను ఏలుతున్న గుండరాజును ఓడించి, కాకతీయ రెండవ ప్రోలరాజు ఈ ప్రాంతాన్ని తన రాజ్యంలో అంతర్భాగంగా చేసుకున్నాడు. అంతకు ముందు ఈ ప్రాంతం వేములవాడ చాళుక్య రాజుల పాలనలో ఉండినట్లు చెన్నూరు శాసనం ద్వారా తెలుస్తున్నది. తర్వాత కాలాన పశ్చిమ చాళుక్యుల రాజ్యంలో మంత్రపురి (మంథని) ప్రాంతాధిపతుల పాలన కింద ఉండేదని, కాకతీయుల పాలనలో చేరిన అనంతరం, కాకతి రుద్రదేవుడు, తన మంత్రియైన ఎల్లంకి గంగాధరుని పాలకునిగా నియమించినట్లు చారిత్రిక ఆధారాలున్నాయి.

# ఎస్‌బిఐ బ్యాంక్ ఎదుట కాంగ్రెస్ నాయకుల నిరసన



**వాస్తవ నేస్తం,బోనకల్:** బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపై వ్యవహరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా భాజపా ఆర్థిక అవకతవకలను, నల్లధనం మూలాన్ని దాచిపెట్టేందుకు ఎస్‌బీఐ ని ఉపయోగించుకుంటున్నారని బోనకల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఎస్బిఐ బ్యాంక్ ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రంలో పాల్గొన్న పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు లు మాట్లాడుతూ.. ఎలక్టోరల్ బాండ్ పథకం యొక్క ప్రాథమిక లబ్ధిదారుగా ఉన్న అధికార బిజేపి,సుప్రీం కోర్టు నిర్ణయం తర్వాత ఇబ్బందులను ఎదుర్కొంటుంది. 2017లో పథకం ప్రవేశపెట్టినప్పటి నుండి దాతలు సమర్పించిన బాండ్లను రాజకీయ పార్టీలు సమిష్టిగా 12,000 కోట్లకు పైగా అందుకోగా, బిజేపి ఒక్కటే 26,566.11 కోట్లను అందుకుంది, ఇది మొత్తం ఎలక్టోరల్ బాండ్లలో 55% ఉన్నాయని తెలిపారు.దాతల గురించిన సమాచారం పబ్లిక్‌గా మారిన తర్వాత, ఎంపిక చేసిన కార్పొరేట్‌లతో తన సంబంధాలను బహిర్గతం చేసే అవకాశం గురించి బీజేపీ స్పష్టంగా ఆందోళన చెందుతోందని, సమాచారాన్ని ప్రజలతో పంచుకోవద్దని మోడీ ప్రభుత్వం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై ఒత్తిడి తెచ్చిందని,వివరాలను పంచుకోవడానికి జూన్ 30, 2024 వరకు పొడిగించాలని కోరుతూ నిన్న, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టులో ఒక దరఖాస్తును దాఖలు చేసింది. ఎస్బిఐ బ్యాంక్ వెంటనే ఎలక్టోరల్ బాండ్లలో బిజెపి ప్రభుత్వం ఎంత దాచిందో ప్రజలకు బహిర్గతం చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు.మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగులోత్ రమేశ్,గాంధీపథం నాయకులు పాసంగులపాటీ కోటేశ్వర రావు,బోనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు శ్రీను,లాయర్ బాబు సురేష్,ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం




**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. మహిళలు విద్య, వైద్యం, సాంకేతిక, రాజకీయ, క్రీడా రంగాల్లో సాధించిన విజయాలను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల మహిళా ఉపాధ్యాయులైన లక్ష్మీ ప్రసన్న, అనితలను ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలయ్య, ఉపాధ్యాయులు ఈ.గణేశ్, పి.గణేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ను సన్మానించిన భారాస నాయకులు



**వాస్తవ నేస్తం,**ఏర్గట్ల మండల కేంద్రములోని ఎంపీపీ కార్యాలయంలో నిర్మల్ జిల్లా నుండి ఇటీవల బదిలీపై వచ్చిన ఏర్గట్ల మండల ఎంపీడీవో వెంటేశ్వర్లును మండల భారాస నాయకులు గురువారం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గుల్లే రాజేశ్వర్, ఎంపీటీసీ సభ్యుడు మధు, భారాస మండలాధ్యక్షుడు పూర్ణానందం, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి






**ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**

**వాస్తవ నేస్తం,భైంసా:** నియోజకవర్గంలో విద్యా రంగం అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. భైంసా పట్టణంలోని అనసూయ పవర్ నగర్ లో మన ఊరు మనబడి కార్యక్రమంలో 61 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్శీకర్ శ్రీనివాస్ సేవలు అభినందనీయమన్నారు. 12 మంది విద్యార్థుల నుంచి 250 మంది విద్యార్థుల సంఖ్య పెంచడంలో 10 సంవత్సరాల పాటు శ్రమించడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాస్ ను అభినందించి శాలువాతో సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి పాటుపడిన కౌన్సిలర్ చందు లాల్ ను ఆయన అభినందించారు. పాఠశాల అభివృద్ధికి పాటుపడిన గత పాలకులను ఆయన అభినందించారు. అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలోఎంపీపీ అబ్దుల్ రజాక్, మండల విద్యాధికారి సుభాష్ , జెడ్పీటీసీ సోలంకే భీమ్ రావ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, పట్టణ బిజెపి అధ్యక్షులు మల్లేష్, కౌన్సిలర్ లు దిలీప్, రావుల పోశెట్టి, వద్నప్ శ్రీనివాస్, నాయకులు తుమొల్ల దత్తాత్రి, లింగురాం పిఆర్టియు ఎస్టియు సంఘ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్యుడు విగ్రహానికి స్థలం కేటాయించాలి

**మండల అధ్యక్షులు కుతడి సురేష్**




**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** ఎరుకుల కులస్తుల కులదైవం అభినవ ఏకలవ్యుడు విగ్రహాన్ని లొకేశ్వరం మండల కేంద్రంలో విగ్రహ ప్రతిష్టాపనకు స్థలాన్ని కేటాయించాలని గురువారం మండల సంఘం నాయకులు తహసీల్దార్ మోతిరాం,కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏకలవ్యుడు విగ్రహానికి మండలంలో స్థలం కేటాయించాలి తాసిల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని దీనికి అందరి సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుతడి సురేష్, ఉపాధ్యక్షులు కుతడి గంగారం, కోశాధికారి కుతడి నవీన్, ఆయా గ్రామాల ఎరుకల కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది

**కాంగ్రెస్ పార్టి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్**



**వాస్తవ నేస్తం,ఏర్గట్ల:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు గృహ జ్యోతి 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ మరియు ఆడ బిడ్డలకు 500 లకే గ్యాస్ సిలిండర్ పథకాల అమలు చేయడం వల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ మాట ఇచ్చినట్లుగానే జీరో బిల్ , 500 కే గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని ప్రజలు ప్రభుత్వ పథకాల పట్ల సంతోషంగా ఉన్నారని ఆయన తెలిపారు. లబ్ధిదారులు పథకాల పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారని, మధ్యతరగతి పేద వర్గాలకు ఉపశమనం లభించిందని సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వం త్వరలో మరిన్ని పథకాలను అమలు చేస్తుందని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టికి మెజారిటీ ఇచ్చిన ఏర్గట్ల మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలొ కాంగ్రెస్ పార్టిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శివ కుమార్, బ్లాక్ అధ్యక్షుడు గంగా ప్రసాద్, రవి కాంగ్రెస్ పార్టి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవలు




**వాస్తవ నేస్తం,కోటగిరి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పోతంగల్ మండల కేద్రంలోని సాయిబాబా మందిరానికి సంబందించిన ఫ్యాక్షన్ హాల్ లో పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మహిళా టీచర్లకు ఘనంగా సన్మానించారు. సమాజంలో స్త్రీ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సత్కరించుకోవడం గర్వంగా ఉందని పిఆర్టియు మండల అధ్యక్షుడు సూధం వెంకటేశం పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పీఆర్టీయూ ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఇల్తేపు శంకర్,రాష్ట్ర మహిళ వైస్ ప్రెసిడెంట్ ఆశా,జిల్లా మహిళ వైస్ ప్రెసిడెంట్ లలిత ,ఎంఈఓ నాగనాథ్ ,పోతంగల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సాయిలు,మండల నోడల్ ఆఫీసర్ లోల శంకర్, కారేగాం హెడ్ మాస్టర్ దుర్గారావు,ఎత్తోండ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అలివేలు,పోతంగల్ ఉర్దూ మీడియం హెడ్మాస్టర్ విమల , కల్లూరు ప్రెమరి సత్యనరయన వివిద మండలాల పిఆర్టియు టిఎస్ మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు మహిళా ఉపాద్యాయులు , పీఆర్టియు సభ్యులు పాల్గొన్నారు.

# కుటుంబంలో మహిళ దే శక్తివంతమైనపాత్ర

- కుటుంబానికి మహిళ బలమైన శక్తి
- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల



**వాస్తవం నేస్తం,కోదాడ:** అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని.ప్రమీల అన్నారు.గురువారం కోదాడ పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కమిషనర్ రమాదేవితో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుంటున్నారని తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో ఆడ, మగా అనే వివక్ష చూపకుండా పెంచాలని అన్నారు. ఓర్పు, సహనం మహిళలకు వరం లాంటిది అన్నారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయతలు చూపి పిల్లలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, కమిషనర్, మున్సిపల్ మహిళ కౌన్సిలర్లను మహిళా పారిశుద్ధ్య కార్మికులు , ఆర్పీలు, మున్సిపల్ మహిళ ఉద్యోగులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొల్లా ప్రసన్న లక్ష్మీ , తిపిరిశెట్టి సుశీల, మేదర లలిత, కట్టెబోయిన జ్యోతి, కర్రీ శివ, బెజవాడ శిరీష, కోఆప్షన్ సభ్యురాలు వంటేపాక జానకి, మున్సిపల్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక వార్తలు

## ఆర్.సి.ఐ చట్టం1992 ప్రకారం టెట్ అర్హత లేకున్నా ప్రత్యేక డీఎస్సీకి మేము అర్హులమే

**డిఎడ్ అభ్యర్థి బెలంకొండ సతీష్ గౌడ్**



**వాస్తవ నేస్తం,కోదాడ:** రిహాబిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఆర్.సి.ఐ )1992 చట్టం ప్రకారం టెట్ అర్హత లేకున్నా ప్రత్యేక డీఎస్సీకి డీఎడ్ (స్పెషల్ ఎడ్యుకేషన్) అభ్యర్థులు అర్హులేనని బెల్లంకొండ సతీష్ గౌడ్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం ఇటీవల డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని,మార్చి నెల 4వ తేదీ నుంచి దరఖాస్తు సేకరణ ప్రక్రియ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని వారు అన్నారు.ఆర్ సి ఐ చట్టం 1992 ప్రకారం డి.ఎడ్ అభ్యర్థులు టెట్ అర్హత లేకుండానే నేరుగా ప్రత్యేక డీఎస్సీ పరీక్షకు అర్హులని చట్టంలో పేర్కొనబడిందని వారు తెలిపారు.బిఎడ్ తో పాటు డిఎడ్ అభ్యర్థులు కూడా డీఎస్సీకి దరఖాస్తు చేసుకోవాలంటే టెట్ లో అర్హత సాధిస్తేనే అర్హులని ఉపాధ్యాయ పోస్టుల భర్తీ నోటిఫికేషన్ లో పేర్కొన్నాడాన్ని ఖండిస్తున్నామని ఈ సందర్భంగా వారు అన్నారు."ప్రత్యేక అవసరాల కోసం పాఠశాల" యొక్క విద్యార్థులకు మాత్రమే డీఎడ్ అర్హత ఉన్నవారు విద్యను బోధిస్తారు.సాధారణ పాఠశాల విద్యార్థులకు వారు విద్యను బోధించారు.కావున డీఎడ్ అభ్యర్థులకు టెట్ అర్హత లేకుండానే డీఎస్సీకి అర్హత కల్పించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.నిరుపేద కుటుంబాలలో పుట్టి ఎటువంటి ఆదాయ వనరులు లేకుండా,వెనుకబడిన ఆర్థిక పరిస్థితితో కొట్టుమిట్టాడుతూ సుమారు 10-15 సంవత్సరాల నుంచి ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్న డి.ఎడ్ నిరుద్యోగ అభ్యర్థులు వేలలో ఉన్నారని వారికి టెట్ ను మినహాయించి ప్రత్యేక డీఎస్సీలో అర్హత కల్పిస్తున్నట్టు ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సైన్సు తోనే సమాజ పురోగతి

**విద్యార్థులు సైన్సులో రాణించాలి: నీలం మధు ముదిరాజ్**





**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సైన్స్ తోనే సమాజ పురోగతి సాధ్యమవుతుందని మనకు కావలసిన కొత్త పరిజ్ఞానాన్ని సృష్టించడంతో పాటు జీవన నాణ్యతను పెంచుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. పటాన్చెరువు మండలం ఇస్నాపూర్ లోని శ్రీ వైష్ణవి హై స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైన్స్ ప్రమేయం లేకుండా ఈ విశాల విశ్వంలో ఏదీ లేదన్నారు. ఏ విషయం తీసుకున్నా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అది సైన్స్ తో సంబంధం ఉంటుందన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంచుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల నూతన ఆవిష్కరణకు రూపం దాల్చే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గడ్డం శ్రీశైలం, బురిగారి అంజీ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పెంటయ్య, రవి, రాఘవేంద్ర, మణికంఠ,రాజు, తస్వీర్, రహీమ్, అంతయ్య, నవీన్, విద్యార్థులు,తల్లిదండ్రులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

**10 న నంద్యాలలో మైనార్టీ హక్కుల మహా గర్జనను విజయవంతం చేయండి**

**నంద్యాల :** అనాదిగా అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతూ పేదరికంలో మగ్గుతున్న మైనార్టీ వర్గాల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని రాష్ట్ర ముస్లిం మైనార్టీ నాయకులు డాక్టర్ షేక్ మహబూబ్ బాషా పిలుపునిచ్చారు. హరూన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ వర్గాల హక్కుల సాధన కోసం నంద్యాలలో ఈ నెల 10 న ముస్లిం మైనార్టీల హక్కుల మహా గర్జనకు వేలాది గా రావాలని పిలుపునిచ్చారు.దేశ వ్యాప్తంగా ముస్లిం మైనార్టీలకు చెందిన వక్స్ బోర్డ్ ఆస్తుల పరిరక్షణ ఇక్యమత్యంగా పోరాడుదామని అన్నారు.రాష్ట్రంలో వాక్స్ చెందిన సుమారు66 వేళ భూములు వున్నా సగం భూ కబ్జా దారుల కబంధహస్తల్లో నలిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.కర్నూల్ జిల్లాలో సుమారు 30 వేల భూములు ,విలువైన స్థలాలు ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోందని అన్నారు.స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా రాజకీయ పార్టీలు మైనార్టీలను ఓటు బ్యాంక్ గా గుర్తించి పాబ్బం గడుపుతున్నారని అన్నారు.మైనార్టీలకు కంటి తుడుపు చర్యగా అధికారాలు లేని శాఖలు కేటాయిస్తూ చేతులు దులుపుకుంటున్నారు అని ఆరోపించారు.ముస్లిం మైనార్టీలు ఇప్పటికైనా మేల్కొని మన హక్కులు సాధించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని అన్నారు.మా ప్రధాన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.ఆంధ్ర ప్రదేశ లో 66 వేల ఎకరాలకు పైగా ఉన్న వాక్స్ భూములు రక్షించాలి, అన్యాక్రాంతం అయిన భూముల పరిరక్షణ చేసి పేద ముస్లిం మైనార్టీలకు పంపిణీ చేయాలన్నారు. వక్స్ బోర్డ్ కు చెందిన స్థలాల్లో షాపింగ్ మాల్స్,కాంప్లెక్స్ లు నిర్మించి ముస్లిం మైనార్టీలకు లీజుకు ఇవ్వాలన్నారు.ప్రత్యేక ముస్లిం మైనార్టీ కార్పొరేషన్లను పునరుద్ధరించాలని ,పేద ముస్లిం లకు రుణ సదుపాయం కల్పించాలని

## జాగ్వేర్ పరిశ్రమ నుండి ఘాటైన విషవాయువులు

- ఉక్కిరి బిక్కిరి అవుతున్న చుట్టుప్రక్కల ప్రజలు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న జాగ్వేర్ పరిశ్రమ
- పీసీబీ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి

**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** నియోజకవర్గం లోని గుమ్మడిదల మండలం మంబాపూర్ పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి జాగ్వేర్ పరిశ్రమ ప్రజలను ముప్పు తిప్పలు పెడుతు%శీ%ది. గత నెల రోజులుగా ఘాటైన విష వాయువులను వాతావరణం లోకి విడుదల చేస్తూ... ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంది జాగ్వేర్ పరిశ్రమ వాతావరణం ప్రతికూల పరిస్థితులను అదునుగా చేసుకొని పెద్ద ఎత్తున విషవాయువులను వాతావరణంలోకి విడుదల చేస్తుంది విడుదల చేసిన విషవాయువులతో ప్రజలు ఊపిరి ఆగిపోయినంత పని అవుతుందని గ్రామ ప్రజలు తెలిపారు. రసాయన పరిశ్రమలు మంచు పొగ ముసుగులో విషం చిమ్ముతుండడంతో జాగ్వేర్ పారిశ్రామిక వల్ల ప్రజలు తల్లడిల్లి పోతున్నారు. జిల్లా ఉన్నతధి కారులు పీసీబీ అధికారులు ఒక్కసారి ఇక్కడకు వచ్చి ఒక క్షణం ఉంటే మేము పడుతున్న బాధ వాళ్లకు తెలుస్తుందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. జాగ్వేర్ పారిశ్రామిక సంబంధించిన ఆవారు గోడకు పర్మిషన్ కన్నా 12 ఫీట్ల పొడవుతో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణం జరిగింది.



ఇటువంటి పరిశ్రమపై ఉన్నత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోర్తున్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**వాస్తవ నేస్తం,పటాన్చెరు:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రవీందర్ గౌడ్ మరియు ఎంపీడీవో వై అరుణ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ మండల స్థాయి గ్రామాల స్థాయి మహిళ ప్రభుత్వ ఉద్యోగులకు ముగ్గుల పోటీలు కుర్చీ ఆటల పోటీలు నిర్వహించి వారికి మొదటి ద్వితీయ బహుమతులు అందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలకు అన్ని విధాల తమ సహకారం ఉంటుందని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు గత పదేళ్ల ముందు ప్రజలు ఎలా క్రమశిక్షణతో ఉండే వారో ఇప్పుడు కూడా పిల్లలు తల్లి మాటలే ఎక్కువ వింటారు కాబట్టి మీరే పిల్లలను క్రమశిక్షణతో ఉండేలా చూసుకొని మీలాగే అన్ని రంగాలలో ముందుండేలా వారిని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఎందుకంటే ఇప్పుడున్నటువంటి రోజుల్లో అనేక విధాలు అయినటువంటి ఎన్నో రకాల చెడు వార్తలు బయట వింటున్నామని అందుకే పిల్లలు తల్లి మాట ఎక్కువ వింటారు కాబట్టి వారికి మీరే క్రమశిక్షణ నేర్పాలని అన్నారు అలాగే మన దేశంలో మహిళ రాష్ట్రపతి, మహిళ గవర్నర్, మన ఎంపీడీవో కూడా మహిళల ఉండటం చాలా గర్వకారణమని అన్నారు అలాగే ఎంపీడీవో మాట్లాడుతూ రేపు మహిళా దినోత్సవం నాడు మహాశివరాత్రి సెలవు ఉండడంతో ఎంపీపీ రవీందర్ గౌడ్ అడగగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు అలాగే ఐక్యరాజ్యసమితి మహిళలకు కూడా ప్రత్యేకంగా ఒక రోజు ఉండాలని వారు సాధించుకున్నవి వారు ప్రోత్సహించుకొనేలా ఉండటానికి మార్చి 8 ని మహిళా దినోత్సవంగా నియమించటం సంతోషమని ఆరోజు అందరితో కలిసి వేడుకలు జరుపుకోవడానికి మహిళలకు మంచి అవకాశం అని అందరితో కలిసి వేడుకలు అలాగే దేశంలోని మహిళలు 33 శాతం వారికి చదువుల్లో కానీ ఉద్యోగాల్లో కానీ రిజర్వేషన్ లో ప్రభుత్వం ఉద్యోగాలలో కల్పిస్తుందని కానీ జనాభా లెక్కల్లో మాత్రం 50% మహిళలు ఉన్నారని అందరు అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఇంకా ముమ్ముందు ఎన్నో విజయాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొ న్న వివిధ ఉద్యోగ మహిళలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీపీ రవీందర్ గౌడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయి, జిన్నారం ఎంపిటిసి లావణ్య నరేష్, ఐకేపీ ఏపిఎం నరేందర్, డాక్టర్ కోమలి, జిన్నారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్, ఎర్రవల్లి ప్రవీణ్, ఆశ వర్కర్లు, ఐకెపి సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల విద్యతోనే అన్ని విధాల అభివృద్ధి






**మహిళలు అన్ని రంగాలలో రాణించాలి**
**అదనపు కలెక్టర్ చంద్రశేకర్**

**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** కలెక్టరేట్ ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. లింగ వివక్షత లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు పూనుకోవాలన్నారు. ఇంటి నుండే మార్పు ప్రారంభం కావాలని, మగపిల్లలు ఆడపిల్లలని వేరువేరుగా చూడకుండా ఇద్దరిని సమానంగా చూడాలన్నారు. ముఖ్యంగా పిల్లల్లో మార్పు తీసుకు రావాలన్నారు. సమాజంలో పూర్తిస్థాయిలో లింగ వివక్షత రూపు మాయాలని, అప్పుడే నవ సమాజానికి నాంది పలుకుతుందన్నారు. మహిళలు తలచుకుంటే ఏదైనా అవలీలగా చేయగలరని, అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు దూసుకు వెళ్తున్నారన్నారని అభినందించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలు, ఇతర మహిళలు ఉద్యోగినిలు లింగ వివక్షత లేకుండా ఆడపిల్లను, మగ పిల్లాడిని సమానంగా చూడాలని, ఇద్దరికీ సమాన అవకాశాలు కల్పించాలని అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. మహిళలపై అరాచకాలు జరగకుండా ఎలా నిరోధించవచ్చు, మహిళల కు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, కార్యక్రమాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలు విద్య వైద్యం, వ్యాపార, రాజకీయంగా, ఇతర అన్ని రంగాలలో అన్నింటా ముందుండి ఉన్నతంగా రాణించాల న్నారు. అమ్మాయిలు తాము ఎంచుకున్న రంగంలో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న మహిళా అధికారులను, ఉద్యోగులను, సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ, పద్మజ రాణి ,మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి ,డి.యం.ఎచ్.ఓ గాయత్రీ దేవి మెప్మ పి.డి. గీత,పట్టణ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ భాస్కర్ సి డి పి వో లు, అంగన్వాడీ మహిళా ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక వార్తలు

## భారత్ నుంచి స్విస్‌కు ఆరు లక్షల పర్యాటకులు



గతేడాది భారత్ నుంచి స్విట్జర్లాండ్‌కు ఆరు లక్షల మంది పర్యాటకులు వచ్చారని స్విట్జర్లాండ్ టూరిజం ఈస్ట్ మార్కెట్స్ చీఫ్ మార్కెట్ ఆఫీసర్ సిమోన్ బాషాట్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో ఇండియా హెడ్ రితూ శర్మతో కలిసి సిమోన్ విలేకరులతో మాట్లాడుతూ.. భారతీయ పర్యాటకులకు ఏడాది పొడవునా పర్యాటక గమ్యస్థానంగా ఉందన్నారు. కరోనాకు ముందు 8 లక్షల మంది పర్యాటకులు వచ్చే వారని తెలిపారు. ఈ ఏడాది ఆ స్థాయికి చేరుకోగలమని సిమోన్ విశ్వాసం వ్యక్తం చేశారు. చలికాలంలో ఎక్కువ మంది తమ దేశానికి వస్తారని తెలిపారు. భారత్ నుంచి వచ్చే పర్యాటకుల్లో తెలుగు రాష్ట్రాల వారి వాటా 4.8 శాతంగా ఉందన్నారు. మహారాష్ట్ర, గోవా నుంచి అత్యధికంగా 29.4 శాతం మంది స్విస్‌కు వస్తున్నారని వెల్లడించారు. హైదరాబాద్ నాలుగో స్థానంలో ఉందన్నారు. రోజుకు సగటున రూ.30వేలు (310 సిహెచ్ఎఫ్) వ్యయం అవుతుందన్నారు. కరోనా తర్వాత భారత్ నుండి ఎక్కువ మంది వినూత్న అనుభవాలను కోరుకుంటున్న ప్రయాణికులను తాము చూస్తున్నామన్నారు. స్విస్‌లో ఒక ప్రయాణ పాస్‌తో 90కి పైగా నగరాలు, పట్టణాల్లో తిరగవచ్చున్నారు. స్విట్జర్లాండ్ టూరిజం తన ప్రచార రాయబారిగా నీరజ్ చోప్రాతో ఒప్పందం కుదుర్చుకుందని రితూ శర్మ తెలిపారు.

## మస్క్.. విలీనం చేసుకోవాలనుకున్నారు



**వాషింగ్టన్:** టెస్లా, స్పేస్ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ ఇటీవల దాఖలు చేసిన దావాపై కృత్రిమమేధ అంకుర సంస్థ ఓపెన్ఏఐ అధికారికంగా స్పందించింది.'మస్క్ మా సంస్థను టెస్లాలో విలీనం చేసుకోవాలనుకున్నారు. అలా కుదరని పక్షంలో, పూర్తి నియంత్రణ వహించాలనుకున్నార'ని ఓపెన్ఏఐ పేర్కొంది. ప్రజా సంక్షేమం కోసం, లాభాలను ఆశించకూడదనే భావనతో ఏర్పాటైన ఓపెన్ఏఐ కాస్తా.. మైక్రోసాఫ్ట్ కింద లాభాలకోసమే పనిచేసే సంస్థగా మారిందని..తన లక్ష్యం విషయంలో రాజీ పడిందని మస్క్ ఆరోపించగా, ఓపెన్ఏఐ ఇలా స్పందించింది. 'మా ప్రణాళికల్లో భాగంగా లాభాపేక్ష నిర్మాణంపై చర్చలు జరిగాయి. ఎలాన్ మస్క్ మాత్రం టెస్లాలో ఓపెన్ఏఐని విలీనం చేయాలన్నారు. లేదంటే పూర్తి నియంత్రణను ఆయన చేతికి ఇవ్వమన్నారు. ఓపెన్ఏఐని ఎలాన్ వీడిన తర్వాత గూగుల్/డీప్‌మైండ్‌కు ఒక పోటీదారు ఉండాలని.. మాకు మద్దతునిస్తానని అన్నారు. 2017లో మేం, ఎలాన్ కలిసి ఒక లాభాపేక్ష సంస్థనే ఏర్పాటు చేయాలనుకున్నాం. బోర్డు నియంత్రణ, సీఈఓ పదవి తనకు కావాలన్నారు. అయితే మస్క్‌తో కొన్ని నిబంధనలకు ఓపెన్ఏఐ అంగీకరించలేద'ంటూ ఓపెన్ఏఐ వివరించింది. తమ సంస్థలో మస్క్ 45 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 375 కోట్ల) కంటే తక్కువ పెట్టుబడులు పెట్టగా.. ఇతరుల నుంచి 90 మిలియన్ డాలర్ల (రూ.750 కోట్ల)కు పైగా సమీకరించినట్లు ఓపెన్ఏఐ తెలిపింది. తనతో కుదుర్చుకున్న వ్యవస్థాపక ఒప్పందాన్ని ఉల్లంఘించిందంటూ గత వారం ఎలాన్ మస్క్ శాన్‌ఫ్రాన్సిస్కో సుపీరియర్ కోర్టులో ఓపెన్ఏఐపై దావా వేసిన విషయం తెలిసిందే.

# డిజిటల్ లావాదేవీల్లో మనమే తోపు!


డిజిటల్ ఇండియా గడిచిన పదేళ్లుగా మోదీ ప్రభుత్వం పదే పదే చెబుతున్న పదం ఇదీ. భారత్‌లో అన్ని కార్యకలాపాలను డిజిటల్ చేయడమే లక్ష్యంగా కేంద్రం అనేక సంస్కరణలు చేపడుతోంది.ఇందులో భాగంగానే 2016లో పెద్దనోట్లు రద్దు చేసి సంచలన నిర్ణయం తీసుకుంది. దీంతో డిజిటల్ లావదేవీలవైపు ప్రజల దృష్టిని మళ్లించింది. ఇందులో గడిచిన పదేళ్లలో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. గడిచిన 12 ఏళ్లలో దేశంలో డిజిటల్ లావాదేవీలు 90 రెట్లు పెరిగాయని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడించారు. ముంబైలోని ఆర్‌బీఐ కేంద్ర కార్యలయంలో డిజిల్ చెల్లింపులపై నిర్వహించిన అవగాహన సదస్సులో కీలక విషయాలు వెల్లడించారు. 2012-13 ఆర్థిక సంవత్సరంలో దేశంలో రూ.162 కోట్ల రిటైల్ ఆన్‌లైన్ పేమెంట్స్ జరగ్గా.. 2023-24 నాటికి ఆ సంఖ్య రూ.14,726 కోట్లకు పెరిగిందని తెలిపారు. అంటే గత 12 ఏళ్లలో డిజిటల్ చెల్లింపులు దాదాపు 90 రెట్లు పెరిగాయని వివరించారు. ఇక ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ లావాదేవీల్లో 46 శాతం భారత్‌లోనే జరుగుతున్నాయని అని శక్తికాంతదాస్ తెలిపారు. యూపీఐ అనేది భారత్‌లోనే గాక.. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగవంతమైన చెల్లింపు వ్యవస్థగా మారిందన్నారు. భారత్‌లో డిజిటల్ పేమెంట్స్ గణనీయమైన వృద్ధికి యూపీఐలు కీలక పాత్ర పోషించాయని తెలిపారు. 80 శాతం వాటా యూపీఐలదే అని పేర్కొన్నారు. ఇక యూపీఐ లావాదేవీల విషయానికి వస్తే 2017లో 43 కోట్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. అవి




2023 నాటికి ఏకంగా 11,761 కోట్లకు పెరిగాయని ఆర్‌బీఐ గవర్నర్ తెలిపారు. ప్రస్తుతం రోజుకు సగటుల 43 కోట్ల యూపీఐ లావాదేవీలు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. చిరు వ్యాపారుల వరకూ యూపీఐ లావాదేవీలు చేరాయని వెల్లడించారు. ఇంటర్నెట్ సౌకర్యం ఉన్న ప్రతీ పల్లెలో డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నట్లు వివరించారు. ఇక పెరుగుతున్న డిజిటల్ లావాదేవీలు భవిష్యత్ అంతా వాటిదే అని నిర్ధారిస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో ఇంకా విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. ప్రపంచంలో ఒకప్పుడు డిజిటల్ లావాదేవీల్లో అమెరికా అగ్రస్థానంలో ఉండగా, ప్రస్తుతం భారత్ 40 శాతం వాటా సాధించడం గర్వకారణమని తెలిపారు. అక్షరాస్యత పెరుగుదల, ఇంటర్నెట్ సదుపాయం, నగదు పెరుగుదల వంటి అంశాలు కూడా డిజిటల్ లావాదేవీలకు ఊతమిస్తున్నట్లు తెలిపారు.

# 'జెమిని' వివాదాలు : ఊడుతున్న ఉద్యోగాలు

గూగుల్ సంస్థ అత్యాధునిక కృత్రిమమేధ (ఏఐ) టూల్ 'జెమిని'ని గతేడాది డిసెంబరులో పరిచయం చేసింది. అయితే ఇటీవల ఈ టూల్ వెల్లడించిన సమాధానాలు వివాదాస్పదమవుతున్న విషయం తెలిసిందే.దీనిపై కంపెనీ సీఈవో సుందర్ పిచాయ్ కూడా స్పందించారు. కొన్ని ప్రశ్నలకు జెమిని ఇచ్చిన ఫలితాలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని ఉద్యోగులతో జరిగిన సమావేశంలో ఆయనే స్వయంగా తెలిపారు.ఈ 'జెమిని' ఎఫెక్ట్ ఇంటర్నెట్ వాడుతున్న వారిపై ఎక్కువ ప్రభావం ఉండకపోయినా దాన్ని తయారుచేసిన గూగుల్‌పై అయితే కచ్చితంగా ఉంటుంది. బూమింగ్ టెక్నాలజీకి సంబంధించి సరైన సమీక్ష లేకుండా ఇతరులతో పోటీపడాలనే తొందరలో ఉద్యోగులు నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిస్తుంది. గూగుల్ 'జెమిని' వ్యవహారాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గూగుల్ తన ట్రస్ట్, సేఫ్టీ టీమ్ నుంచి కొంతమంది ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్నట్లు బ్లూమ్‌బెర్గ్ నివేదించింది. కంపెనీ తయారుచేసిన జెమినిలో సమస్యలు తలెత్తుతుండటంతో మిగిలిన వారిని స్టాండ్‌బైలో ఉండమని చెప్పినట్లు పేర్కొంది. మొత్తం 250 మంది ఉద్యోగులు కలిగిన ఈ గ్రూప్ నుంచి పదుల సంఖ్యలో ఉద్యోగాలు పోనున్నట్లు నివేదిక అంచనా వేసింది. గూగుల్ ట్రస్ట్, సేఫ్టీ టీమ్ ఏఐ ఉత్పత్తుల నియమాలను తారుమారు చేసే సామర్థ్యం ఉన్న




అవకాశాలను తగ్గించేలా పనిచేయాలి. అవసరమైన రూల్స్ సెటప్ చేసేందుకు ఈ టీమ్ బాధ్యత వహిస్తుంది. గూగుల్ యూజర్లు వినియోగించే టూల్స్ సురక్షితంగా ఉన్నాయని నిర్ధారించడానికి పలు తనిఖీలను కూడా నిర్వహిస్తుంది. జెమినిలో వరుసగా లోపాలు తలెత్తుతుండటంతో ఈ టూల్ ద్వారా మరిన్ని పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని గూగుల్ కొంతమంది ఉద్యోగులను కోరినట్లు నివేదిక పేర్కొంది. చారిత్రక చిత్రాలను చూపించడంలో జెమిని ఫెయిల్ కావడంతో ఈ వ్యవహారంపై కంపెనీ విచారణ జరుపుతుందని, దాంతో సిబ్బందిపై అధిక పనిభారం ఉన్నట్లు ఇటీవల కంపెనీ సీఈఓ సుందర్ పిచాయ్ కూడా అంగీకరించారు.

## కోహ్లీ, గవాస్కర్‌ల కెరీర్ మొత్తాన్ని

# 9 టెస్టులలోనే అధిగమించిన జైస్వాల్

టీమిండియా బ్యాటింగ్ సంచలనం, ముంబై కుర్రాడు యశస్వీ జైస్వాల్ స్వదేశంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో వీరవిహారం చేస్తున్నాడు. ఈ సిరీస్‌లో అతడు దిగ్గజాలు నెలకొల్పిన రికార్డులను అవలీలగా బ్రేక్ చేస్తున్నాడు. ఇప్పటికే ఈ సిరీస్‌లో రెండు డబుల్ సెంచరీలు, రెండు హాఫ్ సెంచరీలు చేసిన జైస్వాల్.. ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐదో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో మరో ఫిఫ్టీ (57) చేశాడు. అర్ధ సెంచరీ చేసే క్రమంలో జైస్వాల్.. ఐదు బౌండరీలు, మూడు సిక్సర్లు బాదాడు. తద్వారా జైస్వాల్.. టెస్టులలో వెయ్యి పరుగులు పూర్తిచేసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఫిఫ్టీ చేయడం ద్వారా జైస్వాల్ నెలకొల్పిన రికార్డుల జాబితా కింది విధంగా ఉంది. టెస్టులలో భారత్ తరఫున అత్యంత వేగంగా వెయ్యి పరుగులు చేసిన వారిలో జైస్వాల్ రెండోవాడు. 9 వ టెస్టు ఆడుతున్న జైస్వాల్.. 16 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత అందుకోగా వినోద్ కాంబ్లీ.. 12 టెస్టులలో 14 ఇన్నింగ్స్‌లలోనే వెయ్యి పరుగులు పూర్తిచేశాడు. జైస్వాల్.. పుజారా (18 ఇన్నింగ్స్), మయాంక్ అగర్వాల్ (19), సునీల్ గవాస్కర్ (11 టెస్టులు, 21 ఇన్నింగ్స్) రికార్డులను బ్రేక్ చేశాడు. ఓపెనర్‌గా మాత్రం జైస్వాల్‌దే రికార్డు. రోహిత్ శర్మ 17 ఇన్నింగ్స్‌లలో వెయ్యి




పరుగులు పూర్తిచేసిన ఓపెనర్‌గా ఉన్నాడు.

**కోహ్లీని వెనక్కి నెట్టి..**

ఫస్ట్ ఇన్నింగ్స్‌లో బషీర్ వేసిన 19వ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టడంతో జైస్వాల్ ఈ సిరీస్‌లో 700 పరుగులు పూర్తిచేసుకున్నాడు. ఈ క్రమంలో అతడు ఒక సిరీస్‌లో అత్యధిక పరుగుల రికార్డు కలిగిన కోహ్లీని అధిగమించాడు. కోహ్లీ.. 2014-15లో ఇంగ్లండ్‌పై 692 రన్స్ చేయగా తాజాగా జైస్వాల్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. ఒక టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్లలో భారత్ తరఫున సునీల్ గవాస్కర్ ముందున్నాడు. 1971లో గవాస్కర్ వెస్టిండీస్ సిరీస్‌లో 774 రన్స్ చేశాడు. 1978/79లోనూ అదే విండీస్‌పై 732 రన్స్ సాధించాడు. మూడో స్థానంలో జైస్వాల్.. 712 రన్స్‌తో ఉన్నాడు. రెండో ఇన్నింగ్స్‌లో జైస్వాల్‌కు బ్యాటింగ్ చేసే అవకాశమొచ్చి మరో 63 పరుగులు చేయగలిగితే గవాస్కర్ రికార్డు బ్రేక్ అవడం ఖాయం.

**సచిన్ సిక్సర్ల రికార్డు..**

తొలి ఇన్నింగ్స్‌లో జైస్వాల్.. బషీర్ వేసిన ఓ ఓవర్లో మూడు సిక్సర్లు బాదాడు. దీంతో ఒక జట్టుపై అత్యధిక సిక్సర్లు బాదిన సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రికార్డును బ్రేక్ చేశాడు. సచిన్.. ఇంగ్లండ్ పై 74 ఇన్నింగ్స్‌లలో 25 టెస్టులు కొట్టగా తాజాగా యశస్వీ.. అదే ఇంగ్లీష్ టీమ్‌పై 26 సిక్సర్లు బాదాడు. సౌతాఫ్రికాపై రోహిత్ శర్మకు 20 ఇన్నింగ్స్‌లలో 22 సిక్సర్లున్నాయి.

**9 టెస్టులలోనే..**

9వ టెస్టు మాత్రమే ఆడుతున్న జైస్వాల్.. శతాధిక టెస్టులు ఆడిన సునీల్ గవాస్కర్, విరాట్ కోహ్లీల కంటే ఎక్కువ సిక్సర్లు బాదాడు. జైస్వాల్ 9 టెస్టులలోనే 29 సిక్సర్లు సాధించగా.. విరాట్ కోహ్లీ 113 టెస్టులలో కొట్టింది 26 సిక్సర్లే. 125 టెస్టులు ఆడిన గవాస్కర్ టెస్టులు, వన్డేలలో కొట్టిన సిక్సర్లు అన్నీ కలిపి 26 మాత్రమే.

## నయా 'థౌజండ్‌వాలా'.. చరిత్రను తిరగరాస్తున్న కుర్ర హిట్టర్

భారత యువ ఓపెనర్ యశస్వీ జైస్వాల్ మరో ఘనత సాధించాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో దంచికొడుతున్న యశస్వీ టెస్టుల్లో 1,000 పరుగులు పూర్తి చేసుకున్నాడు. ధర్మశాల టెస్టులో షోయబ్ బషీర్ బౌలింగ్‌లో బౌండరీ బాది యశస్వీ ఈ మైలురాయికి చేరువయ్యాడు. దాంతో, తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే వెయ్యి పరుగులు బాదిన రెండో భారత క్రికెటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ చిచ్చరపిడుగు 16 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించగా.. మాజీ ఆటగాడు వినోద్ కాంబ్లీ 14 ఇన్నింగ్స్‌ల్లోనే వెయ్యి రన్స్ కొట్టాడు. 18 ఇన్నింగ్స్‌ల్లో వెయ్యి పరుగులు కొట్టిన ఛతేశ్వర్ పూజారా మూడో స్థానానికి పడిపోయాడు. నిరుడు టెస్టుల్లో అరంగేట్రం చేసిన యశస్వీ విధ్వసంక ఇన్నింగ్స్‌లతో దిగ్గజాలకు సవాల్ విసిరాడు. తన కచ్చితమైన ఫుట్‌వర్క్, టైమింగ్‌తో చెలరేగుతున్న యశస్వీ తక్కువ మ్యాచుల్లోనే వెయ్యి రన్స్ బాదిన ఐదో ఆటగాడిగా మరో రికార్డు నెలకొల్పాడు. ఆసీస్ దిగ్గజం డాన్ బ్రాడ్‌మన్ 7 మ్యాచుల్లోనే ఈ మైలురాయికు చేరుకోగా.. యశస్వీ 9 వ మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. ఎవర్టన్ వీకెస్, హెర్‌బెర్ట్ సట్‌క్లిఫె, జార్జ్ హెడ్లేలు 9 మ్యాచుల్లో వెయ్యి రన్స్ కొట్టారు.




**చిన్నవయసులోనే ..**

అత్యంత చిన్నవయసులోనే టెస్టుల్లో వెయ్యి రన్స్ కొట్టిన యశస్వీ.. మాజీ ఆటగాడు దిలీప్ వెంగ్‌సర్కార్ రికార్డు బ్రేక్ చేశాడు. సచిన్ 19 ఏండ్ల 217 రోజుల్లో వెయ్యి పరుగులు చేసి టాప్‌లో ఉన్నాడు. యశస్వీ 22 ఏండ్ల 70 రోజుల్లో వెయ్యి రన్స్ చేసిన నాలుగో ఆటగాడిగా నిలిచాడు.

# స్పోర్ట్స్


## ధర్మశాలలోనూ తేలిపోయిన ఇంగ్లండ్.. తొలి రోజు భారత్‌దే ఆధిక్యం




భారత్-ఇంగ్లండ్ మధ్య ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో భాగంగా తొలిరోజు భారత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఇదివరకే సిరీస్ కోల్పోయి చివరి మ్యాచ్‌లో అయినా గెలిచి పరువు నిలుపుకోవాలని తంటాలుపడుతున్న ఇంగ్లండ్.. తొలి ఇన్నింగ్స్‌లో దారుణంగా విఫలమైంది. టాస్ ఓడి మొదట బౌలింగ్ చేసిన భారత్.. ఇంగ్లండ్‌ను ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 218 పరుగులకే కట్టడి చేసింది. టీమిండియా స్పిన్ ద్వయం కుల్‌దీప్ యాదవ్.. ఫైఫర్ (5/72)తో మెరవగా వందో టెస్టు ఆడుతున్న రవిచంద్రన్ అశ్విన్ నాలుగు (4/51) వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన భారత్.. తొలి ఇన్నింగ్స్‌లో మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 135 పరుగులు చేసింది. యశస్వీ జైస్వాల్ (58 బంతుల్లో 57, 5 ఫోర్లు, 3 సిక్సర్లు), రోహిత్ శర్మ (83 బంతుల్లో 52 నాటౌట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) లు ఫిఫ్టీలతో మెరిశారు. తొలి రోజు ఆటలో భాగంగా టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. రెండున్నరేండ్లుగా ఆడుతున్న తమ సహజసిద్ధమైన (బజ్‌బాల్) ఆటకు విరుద్ధంగా ఆడింది. ధాటిగా ఆడే జాక్ క్రాలే (79), బెన్ డకెట్(58)లు తొలి వికెట్‌కు 17 ఓవర్లలో 64 పరుగులు మాత్రమే జోడించారు. ఇదే ఓవర్లో ఆఖరి బంతికి బెన్ డకెట్‌ను కుల్‌దీప్ యాదవ్ ఔట్ చేయడంతో ఇంగ్లీష్ జట్టు వికెట్ల పతనం మొదలైంది. కుల్‌దీప్ బౌలింగ్‌లోనే ఒలీ పోప్ (11)ను ధృవ్ జురెల్ స్టంపౌట్ చేశాడు. లంచ్ లోపు ఆ జట్టు రెండు వికెట్లు మాత్రమే కోల్పోయింది.

**175-3 నుంచి 183-8కు..**

లంచ్ తర్వాత అసలు ఆట మొదలైంది. సెంచరీ దిశగా సాగుతున్న జాక్ క్రాలే ను కుల్‌దీప్ బౌల్డ్ చేశాడు. జో రూట్ (26) %--% వందో టెస్టు ఆడుతున్న బెయిర్ స్టో (18 బంతుల్లో 29, 2 ఫోర్లు, 2 సిక్సర్లు) నాలుగో వికెట్‌కు 38 పరుగులు జోడించారు. బెయిర్ స్టో ను కూడా కుల్‌దీప్ పెవిలియన్‌కు పంపాడు. 43 ఓవర్లకు బెయిర్ స్టో ఔట్ అవడానికి ముందు 175-3గా ఉన్న ఇంగ్లండ్ స్కోరు.. 49 ఓవర్లు ముగిసేసరికి 183-8గా నిలిచింది. కుల్‌దీప్ టాపార్డర్, మిడిలార్డర్ వెన్ను విరియగా అశ్విన్ టెయిలెండర్ల పనిపట్టాడు. బెన్ ఫోక్స్ (24) పుణ్యమా అని ఆ జట్టు 200 మార్కు దాటింది. చివరికి టీ విరామానికి ముందే 57.4 ఓవర్లలో 218 పరుగులకు ఆలౌట్ అయింది.




# మళ్లీ పోరుకు తండ్రీకొడుకులు సై ..

టాలీవుడ్ లీడింగ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్ రానా కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రానా నాయుడు అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలవగా.. మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి. ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంకటేశ్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యంతరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సాగుతుంది. అబ్బాయి, బాబాయి మరోసారి రానా నాయుడు సీజన్ 2తో అలరించేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 గ్లింప్స్ వీడియోను విడుదల చేసింది. బాధపడకండి, మీ సమస్యలన్నీ సరిచేసేందుకు నాయుడులు తిరిగొస్తున్నారు. రానా నాయుడు సీజన్ 2 త్వరలో రాబోతోంది.. అంటూ రిలీజ్ చేసిన సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. తాజాగా సీజన్ 2 ఎప్పుడు మొదలవుతుందో తెలియజేసే అప్‌డేట్ తెరపైకి వచ్చింది. లేటెస్ట్ టాక్ ప్రకారం మార్చి 25న షూటింగ్ షురూ కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా త్వరలోనే ఉండబోతుందట. సుపర్న్ వర్మ, కరణ్ అన్షుమన్ డైరెక్ట్ చేసిన రానా నాయుడులో సుచిత్ర పిళ్లై, గౌరవ్ చోప్రా, సుర్వీన్ చావ్లా, ప్రియా బెనర్జీ, ఆదిత్యా మీనన్, అభిషేక్ బెనర్జీ, సుశాంత్ సింగ్, మిలింద్ పాఠక్, ఆశిష్ విద్యార్థి కీలక పాత్రల్లో నటించారు. సీజన్ 2లో మరిన్ని కొత్త ముఖాలు యాడ్ కాబోతున్నాయని తెలుస్తోండగా.. మేకర్స్ నుంచి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. సీజన్ 2 మొదటి సీజన్‌ను మించి ఉండబోతుందని గ్లింప్స్ వీడియోతో అర్థమవుతోంది.

# అందుకే బ్రేకప్ అయిందట!



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తెలుగులో వరుసగా క్రేజీ ప్రాజెక్ట్ లలో నటిస్తున్నారు. జాన్వీ కపూర్ దేవర సినిమాలో తంగం అనే పాత్రలో నటిస్తుండగా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ ఒక పోస్టర్ ను రిలీజ్ చేశారు. మరోవైపు రామ్ చరణ్ బుచ్చిబాబు సినిమాలో సైతం జాన్వీ కపూర్ ఛాన్స్ కొట్టేసిందని అధికారికంగా క్లారిటీ వచ్చేసింది. ఒక ఇంటర్వ్యూలో ఈ బ్యూటీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పేరుకు సంబంధించిన సీక్రెట్లను వెల్లడించడంతో పాటు బాయ్ ఫ్రెండ్ గురించి సైతం జాన్వీ కపూర్ రివీల్ చేశారు. తల్లి శ్రీదేవి నన్ను డాక్టర్‌ను చేయాలని అనుకుందని నేను మాత్రం యాక్టర్ అయ్యానని డాక్టర్ అయ్యేంత టాలెంట్ నాలో లేదేమో అనిపిస్తుందని ఆమె పేర్కొన్నారు. డ్యాన్స్, కవిత్వం అంటే ఇష్టమని అప్పుడప్పుడూ కవితలు రాస్తానని జాన్వీ కపూర్ కామెంట్లు చేశారు. తనతో ఉండే రెడ్ కలర్ వాటర్ బాటిల్ అంటే ఎంతో ఇష్టమని ఆమె చెప్పుకొచ్చారు. ఆ బాటిల్ కు చుస్కీ అనే పేరు పెట్టానని జాన్వీ కపూర్ పేర్కొన్నారు. జుదాయి సినిమాలోని జాన్వీ పాత్ర అంటే తల్లీదండ్రులకు ఇష్టమని ఆ పాత్ర పేరును నా పేరుగా పెట్టారని ఆమె కామెంట్లు చేశారు. నాన్నకు అబద్ధం చెప్పి నేను లాగ్ వేగాస్‌కు వెళ్లానని జాన్వీ కపూర్ వెల్లడించారు. తిరుపతిలో నా పెళ్లి జరుగుతుందని పెళ్లిలో కాంచీపురం ఝరీ కట్టుకుంటానని ఆమె పేర్కొన్నారు. ఫోటో మార్ఫింగ్ వల్ల నేను నా ఫ్రెండ్స్ కు దూరం కావాల్సి వచ్చిందని జాన్వీ కపూర్ కామెంట్లు చేశారు. ఒక అబద్ధం వల్ల బాయ్ ఫ్రెండ్‌తో నా రిలేషన్ ముగిసిందని ఆమె తెలిపారు.




# మంచు విష్ణు 'కన్నప్ప' ఫస్ట్ లుక్ అప్‌డేట్ వచ్చేసింది

టాలీవుడ్ హీరో మంచు విష్ణు హీరోగా రూపొందుతోన్న తాజా సినిమా 'కన్నప్ప' దూర్జటి విరచిత 'శ్రీకాళహస్తీశ్వర మహత్యం' కావ్యం ఆధారంగా మంచు విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ న్యూజిలాండ్‌లో జరుగుతుంది. ఇక అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే మోషన్ పోస్టర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి మేకర్స్ 'కన్నప్ప' ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మహా శివరాత్రి కానుకగా.. మార్చి 08 మధ్యాహ్నం 2.55 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ చిత్రంలో అగ్ర హీరో ప్రభాస్ శివుడి పాత్రలో నటించబోతున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు అధికారికంగా వెల్లడించారు. కన్నప్ప మొదట నాస్తికుడు అన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత శివుడికి భక్తుడిగా మారతాడు. ఇక అతడు శివుడి భక్తుడిగా ఎలా మారాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.



# అలాంటి పని మాత్రం చేయను

బాలీవుడ్లో స్టార్ హీరోయిన్ గా హవా నడిపిస్తున్న కంగనా రనౌత్ గురించి కొత్తగా సినీ ప్రేక్షకులకు పరిచయం అక్కర్లేదు ఎందుకంటే ఈమె సినిమాలతో ఎంతలా అయితే గుర్తింపును సంపాదించుకుందో.. వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ కూడా అంతగానే అందరికీ సుపరిచితురాలుగా మారిపోయింది. ఎలాంటి బ్యాగ్రౌండ్ లేకుండా బాలీవుడ్ ఇండస్ట్రీకి నటిగా పరిచయమైన కంగానా రనౌత్ ఇక తన నటనతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుంది అని చెప్పాలి. ఎలాంటి పాత్రలోకి అయినా సరే పరకాయ ప్రవేశం చేస్తూ అదరగొడుతూ ఉంటుంది ఇక కెరియర్ మొదట్లో ఎన్నో గ్లామర్ రోల్స్ లో కూడా నటించి కుర్ర కారు మతి పోగొట్టింది ఈ ముద్దుగుమ్మా. ఇక టాలీవుడ్ లో ప్రభాస్ హీరోగా నటించిన ఏక్ నిరంజన్ మూవీలో డార్లింగ్రప్రభాస్ సరసన నటించి ఆకట్టుకుంది అని చెప్పాలి. కానీ ఈ మూవీ పెద్దగా హిట్ అవ్వలేదు. ఇక ఇప్పుడు లేడి ఓరియంటెడ్ సినిమాల్లో నటిస్తూ ఆకట్టుకుంటుంది. అయితే ఎప్పుడు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ ఉంటుంది కంగనా. ఆమె ఏ విషయంపై కామెంట్స్ చేసిన అవి సంచలనంగా మారిపోతూ ఉంటాయి అన్న విషయం తెలిసిందే. అయితే ఇటీవలే ముఖేష్ అంబానీ కొడుకు ఆనంత్ అంబానీ ప్రీ వెడ్డింగ్ వేడుక గురించి కంగానా చేసిన కామెంట్స్ కాస్త వైరల్ గా మారిపోయాయి. బాలీవుడ్ ఖాన్స్ గా పిలుచుకునే షారుక్, అమీర్, సల్మాన్ ముగ్గురు కూడా అనంత్ అంబానీ ప్రీ వెడ్డింగ్ వేడుకలు డాన్స్ పెర్ఫార్మెన్స్ చేశారు. అయితే డబ్బులు తీసుకొని పెళ్లికి హాజరవ్వడం.. ఇలా డాన్సులు చేయడం ఏంటి అని కొన్ని విమర్శలువచ్చాయి. ఇదే విషయం గురించి కంగనా రనౌత్ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేసింది.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com